Rgd. N H. 45 Estd: 1925.
GOLKONDA PATRIKA: HYDERABAD
సంపుటి: 8 సంచిక: 224
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శనివారం
24—9—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

అన్ని నొప్పులకు
అమృతాంజనము
60 సంవత్సరముల సేవచే పేరొందినది!
AMRUTANJAN Best Indian Pain Balm
Amrutanjan Limited BOMBAY MADRAS CALCUTTA
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

రాష్ట్ర రెండవపంచవర్షప్రణాళిక, మద్యనిషేధ సమస్యపై చర్చ

అఖిలభారత చేతివృత్తుల సప్తాహం

నేటినుండి 30 వ తేదీ వరకు కార్యక్రమ వివరాలు

హయిద్రాబాదు, సెప్టెంబర్ 23

మొట్టమొదటి సారిగా యావద్భారతదేశములో 1955 సెప్టెంబర్ 24 తేదీనుంచి 30 తేదీవరకు చేతివృత్తుల సప్తాహము జరుపబడుతున్నది. మనకు అమూల్యమయిన వారసత్వంగా నిలిచివున్న మనచేతివృత్తులను సకల భారత జాతియొక్క దృష్టికి తెచ్చి, జాతీయ, దేశ ఆర్థికాభివృద్ధి కార్యక్రమములో వారికి తగుస్థాన మిచ్చేటట్లు చేయడానికై అఖిలభారత చేతివృత్తుల బోర్డు వారు ఈ సప్తాహాన్ని జరుపనిశ్చయించారు.

ఇందులోభాగము హయిద్రాబాదులో బహిరంగ సభలు చేతివని వస్తువుల ప్రదర్శనలు, చేతివనివారల మహాసభ, రేడియో ప్రసంగాలు మొదలగు కార్యక్రమాలు యేర్పాటుచేయబడినవి.

సెప్టెంబర్ 24 తేదీ సాయంత్రము 5 గంటలకు వాణిజ్య పరిశ్రమల శాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఒక బహిరంగసభ జరుగుతుంది. వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ అధ్యక్షత వహిస్తారు. ఈ సభలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీ. వి. రామకృష్ణారావుగారు చేతివనుల సప్తాహానికి లాంఛనంగా ప్రారంభోత్సవం చేస్తారు. కుమారి పద్మజా నాయుడు, శ్రీ వై.విరూపాక్షప్ప, శ్రీ మాధవరావు అన్వారీ మొదలగు వారు ఈ సభలో ప్రసంగిస్తారు. సప్తాహము జరుగుతున్నందుకు చిహ్నంగా ప్రభుత్వ ఇటీవలపరిశ్రమల విక్రయశాల విద్యుద్దీపాలతో అలంకరింపబడుతుంది. వాణిజ్య పరిశ్రమల అమాత్యులు శ్రీ వై విరూపాక్షప్ప హయిద్రాబాదు రేడియో నిలయం నుంచి కన్నడ భాషలో రాష్ట్ర చేతివనులను గూర్చి ప్రసంగిస్తారు.

సెప్టెంబర్ 25 తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ సాలార్జంగ్ మ్యూజియంలో చేతివనివస్తువుల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తారు. నికింద్రాబాదు జీరా కాంపౌండ్‌లోని పారిశ్రామిక సహకార కార్యకేంద్రంలో పరిశ్రమల అమాత్యులు శ్రీ వై. విరూపాక్షప్ప మరొక ప్రదర్శనానికి ప్రారంభోత్సవము నిర్వహిస్తారు.

పరిశ్రమల్ల సూపర్వెంటుల కార్యాలయాలున్న తొమ్మిది జిల్లాలలో బహిరంగసభలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతాయి. వాటికి ఆయాజిల్లాల కలెక్టర్లు ప్రారంభోత్సవాలు చేస్తారు.

సెప్టెంబర్ 25 తేదీన వరంగల్‌లో చేతివనివారల మహాసభ జరుగుతుంది. రాష్ట్రచేతివనుల సలహాసంఘం తరఫున మాధవరావు అన్వారీ ఆ సభలో ప్రసంగిస్తారు.

సెప్టెంబర్ 26 తేదీన కరీంనగర్‌లో చేతివనివారల మహాసభలో రాష్ట్రశాసన సభ్యుడు, చేతివనుల సలహా సంఘ సభ్యుడు అయిన శ్రీ యస్.యల్. శాస్త్రి ప్రసంగిస్తారు. అదేరోజు తిర్మలగిరిలో యం. ఇ- యల్- బటుంబ సంక్షేమ కేంద్రములో రాష్ట్ర చేతివనుల ప్రదర్శనానికి బ్రిగేడియర్ నిరంజన్ వర్మాద్ సతీమణి ప్రారంభోత్సవము చేస్తారు.

రాయమాయ జిల్లా కొవ్వూర్‌లో సెప్టెంబర్ 27 తేదీన చేతివనివారల మహాసభ జరుగుతుంది. రాష్ట్రచేతివనుల సలహా సంఘం తరఫున శ్రీ జనార్దనరావు దేశాయి హాజరవుతారు. అదేరోజు హయిద్రాబాదు రేడియోనిలయం నుంచి శ్రీ జి. హనుమంతరావు హిందీలో చేతివనులనుగూర్చి ప్రసంగిస్తారు.

సెప్టెంబర్ 28 తేదీన ఘోరంగాబాద్‌లో చేతివనివారల మహాసభకు అజిల్లా కలెక్టరు ప్రారంభోత్సవము చేస్తారు.

హయిద్రాబాదు నగరములో సెప్టెంబర్ 29 తేదీ సాయంత్రం 4 గంటలకు ముషీరాబాదు గ్రామీణ పరిశ్రమల శిక్షణ కేంద్రములో చేతివనివారల మహాసభ జరుగుతుంది. ఇందులో జిల్లాలనుండి 20 మంది చేనివారలు ఉభయనగరాలనుంచి 100 మంది ప్రతినిధులు పాల్గొంటారు. కానసనభ్యుడు శ్రీ యస్- యల్- శాస్త్రి హయిద్రాబాదు రేడియోనిలయం నుంచి తెలుగులో ప్రసంగిస్తారు.

విశాలాంధ్రకై మెమొరాండం

హయిద్రాబాద్, సెప్టెంబరు 23

హైద్రాబాద్ శాసనసభ యొక్క తెలంగాణా ప్రాంత సభ్యులు 69 మంది రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘానికి విశాలాంధ్ర స్థాపనకు తోడుగా ఒక మెమొరాండాన్ని, ఇటీవల పంపిన సంగతి పాఠకులు ఎరిగియే ఉన్నారు.

తెలంగాణా శాసనసభ్యుల సంఖ్య మొత్తం 95. మెమొరాండాన్నిపంపుకొన్న 69 మందిలో 45 మంది ప్రతిపక్షాలవారు 23 కాంగ్రెస్ వారు ఉన్నారు. దీనిపై తెలంగాణాకు చెందిన మంత్రులు ఉపమంత్రులు సంతకాలు పెట్టలేదు. (యు- పి- ఐ)

బెంగుళూరుకు ప్రధాని రాక

అక్టోబరు 5వ తేదీన

బెంగుళూరు, సెప్టెం 23

ప్రధాని శ్రీనెహ్రూ అక్టోబరు 5వ తేదీన బెంగుళూరుకు వస్తారు. ఆ రోజు ఉదయం 9-15 గంటలకు హుబ్రాసు నుండి యిక్కడికివచ్చి తిరునాడు ఉదయం విమానంలో నాగపూర్ వెళ్ళిపోతారు.

బెంగుళూర్‌లోఉండే 24 గంటలలోనూ ప్రధాని బెంగుళూరు మునిసిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయాలకు శంకుస్థాపనచేసి, ఆలహల్లిలోని హిందూస్థాన్ మిషన్ టూల్ ఫ్యాక్టరికి ప్రారంభోత్సవం చేస్తారు.

బెంగుళూరులోని టెలిఫోన్ ఫ్యాక్టరి మానసిక ఆరోగ్య సంస్థల్ని కూడ ప్రధాని సందర్శిస్తారు.

విమాన ప్రమాదంలో 15 గురి మృతి

లండన్, సెప్టెం 22

బ్రిస్టోల్‌లోగల బ్రిటిష్ విమానాశ్రయంలో బి-ఓ-ఎ-సి విమానమొకటి ప్రమాదానికి గురైనందున 15 మంది చనిపోయినట్లు వేళ్ళ ఉదయం ప్రకటింపబడింది. ఈ విమానంనిన్న సాయంత్రం నైగేరియాలోనిలాగోస్‌కు ప్రయాణమై వెళ్ళింది.

విమానంలో ప్రయాణం చేస్తున్న 13 గురు ప్రయాణీకులు ఇద్దరు సిబ్బందులు మరణించారు. 27 గురు బ్రతికి బయటపడ్డారు.

తిరుపతి యూనివర్సిటీ

ఛాన్సలర్‌గా గవర్నరే ఉండాలనే బిల్లు ఆమోదం

కర్నూలు, సెప్టెం 22

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఆంధ్రప్రధానన్యాయమూర్తికి బదులు ఆంధ్రగవర్నరే ఛాన్సలర్‌గా ఉండాలని నిర్వేదవిద్యాలయ చట్టానికి ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించిన సవరణబిల్లును నేడు ఆంధ్రశాసనసభ ఆమోదించినది-

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ నివేదిక

ప్రభుత్వానికి అందగానే ప్రచురింపబడవలెనని లోకసభలో సభ్యుల అభ్యర్థన

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 23

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ నివేదిక ఈ నెల 30 వ తేదీన ప్రభుత్వానికి సమర్పింపబడగలదు.

ఈ నివేదికను చర్చించుటకు పార్లమెంటుకు పూర్తిఅవకాశం ఇవ్వబడగలదని పార్లమెంటు ఆమోదంలేనిది ఇందు ఎట్టి మార్పులు చేయబడవని నేడు లోకసభలో హోంమంత్రి పండిత్ పంత్ తెలిపారు.

పండిత్ పంత్ అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘనివేదిక ప్రచురణకుఅట్టే ఎక్కువకాలం పట్టదని కాని ఈ సమయంలో అది ఎప్పుడు ప్రచురింపబడేదీ స్పష్టంగా చెప్పుటకు సాధ్యంకాదని అన్నారు.

ఎస్-ఆర్-సి. సిఫారసుల గూర్చి ఆంధ్ర తిరుబాన్యూర్ కొచ్చిన్ ముఖ్యమంత్రులు ఏ ప్రాతిపదికపై ప్రకటనలు చేశారు? అని అడుగగా మంత్రులు ఒకొక్కప్పుడు శ్రుతిమించిదోహాగానాలు చేస్తుంటారని అట్టి అలవాటు వారికి గలదని అన్నారు.

ప్రశ్న:- ప్రధాని హోంమంత్రి ప్రజలు సహనభావాన్ని ప్రదర్శించాలని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసులు ఎలాఉన్నప్పటికి అంగీకరించాలని కోరుకున్నారు కావున నివేదిక అందగానే దానిని ప్రచురించడంలో ప్రభుత్వానికేల ఇబ్బంది ఏమిటి?

పండిత్ పంత్:- నేను ఉద్వేకరహితంగా నిష్పాక్షికంగా ఈ నివేదికలోని సిఫారసుల ప్రజలు గమనించాలని దీనిని సిద్ధంచేసిన వ్యక్తుల పరిశీలనా అవకాశం మరుక్షణ యోగ్యతల గూర్చి ఈ సందర్భంలో దృష్టిపోకి తీసుకోవాలని ఈ విధంగా వీలయినంతవరకు అందరి సిఫారసులు అంగీకరించిన తప్పని సరి చాలి విషయమై ప్రత్యామ్నాయప్రతిపాదన చేయవచ్చునని నిష్పాక్షికంగా ఆలోచించవచ్చునని నా అభిప్రాయం.

పండిత్ పంత్ ప్రకటనకు పూర్వం డిప్యూటీ హోంమంత్రి బి. ఎన్. దాతార్‌కు మారుగా రాజ్ బహద్దర్ ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘనివేదిక అందగానే ప్రచురించబడేది లేక ప్రభుత్వం దానిని పరిశీలించి తన అభిప్రాయాల ఏర్పరచుకొన్న పిమ్మట ప్రచురించేది ఇంకానిర్ణయం కాలేదని నివేదిక అందిన తర్వాతగాని ఈ విషయం తేల్చబడదని తెలిపారు. [యు-పి-ఐ]

నాటకములు, బుర్రకథల రచన పోటీ

రాష్ట్రప్రభుత్వంచే బహుమతుల ప్రకటన

హయిద్రాబాద్, సెప్టెంబర్ 24

తెలుగు, మరాఠీ, కన్నడ భాషలలో నాటకములు, బుర్రకథల రచనా పోటీని నిర్వహించుటకు హయిద్రాబాద్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధములశాఖ యొక్క మాస్ కమ్యూనికేషన్ డివిజన్ నిర్ణయించినది. పై మూడు భాషలలోను ఉత్తమమయిన వని నిర్ణయింపబడిన మూడు నాటకాలకు, బుర్రకథలకు మూడు బహుమతులివ్వబడుతాయి. ఉత్తమ నాటకానికి రెండవ బహుమతి రు. 500, రెండవ బహుమతి రు. 300లు, మూడవ బహుమతి రు. 200 లు. అలాగే ఉత్తమమయిన బుర్రకథకు ప్రథమ బహుమతి రు. 300లు. రెండవబహుమతి రు. 200 లు, మూడవబహుమతి రు- 100 లు. ఒక్కొక్క భాషకు రాష్ట్ర ప్రభుత్వంచే నియమింపబడిన ముగ్గురుజడ్జీల నాటకాలను, బుర్రకథలను పరిశీలించి బహుమతులను నిర్ణయిస్తారు. వారినిర్ణయమే అంతిమమైనది. ఈపోటీలో అందరూ పాల్గొనవచ్చును. అయితే నాటకాలూ, బుర్రకథలూ, క్రొత్తగావ్రాయబడినవి ఉండవలెను. అంటే 1954 జనవరి 1వ తేదీకి పూర్వం వ్రాయబడినవి కాకూడదు. అంతేకాక అవి ఇంతకుపూర్వం రేడియో ప్రసారంగాని లేక ఇతరవిధముల పాపులరయ్యాం గాని ప్రచురింపబడి ఉండకూడదు. భారతప్రభుత్వం యొక్క సాంగ్స్ అండ్ డ్రామాడివిజన్‌వారితో సంప్రతించిన మీద ఉన్న నిర్ణయింపబడే సమయానికయిన మొత్తానికి బహుమతులివ్వబడిన నాటకాలు, బుర్రకథల కాపీలైనను పొందేహక్కు ప్రభుత్వానికి ఉంటుంది.

జాతీయ ప్రణాళికలో తలపెట్టబడిన సూక్ష్మజీవిక పరిశ్రమం నాటకం ఇతివృత్తమై రాజ్యాంగంలో నిర్దేశింపబడిన సూత్రాల ప్రకారం స్వతంత్ర భారత నిర్మాణాన్ని ప్రోత్సహించే విలువలు, ఉద్వేగం అందులో ప్రతిబింబిపవలెను. ఒక్కొక్క పోటీదారుడు రంగస్థలంపై రెండు గంటల కాలంలో ప్రదర్శించడానికి తగినట్టి ఒక నాటకంగాని లేదా రెండుగంటల కాలంలో ప్రదర్శించడానికి అనువైన మూడు నాటికలనుగాని పోటీకి పంపవలెను, నాటకములు, అపుడు రంగస్థల పరికరాలు లక్షించే అవకాశం లేనట్టి గ్రామీణ ప్రాంతాలలో ప్రదర్శించుటకు తగియుండవలెను.

తెలుగులో బుర్రకథ మరాఠీలో పువ్వాడా, కన్నడంలో జైదపోటీకి పంపవలెను. ఒకరంటే కాలానికి సరిపాయ్యే బుర్రకథగాని, లేక ఒక్కొక్కటి 20 నిముషములకు సరిపోయే మూడు బుర్రకథలుగాని పంపవచ్చును. బుర్రకథల ఇతివృత్తంకూడా నాటకముల ఇతివృత్తమువలెనే ఉండవలెను.

ఒకే పోటీదారుడు నాటకమును, బుర్రకథను రెండింటిని పోటీకి పంపవచ్చును. కాని విభిన్నార్థికూడా ఒకటికంటె ఎక్కువ సంపూర్ణ నాటకములను లేదా ఒకసెట్టు (అంటే మూడిటి) కంటె ఎక్కువ నాటికలను పోటీకి పంపడానికి వీలులేదు. అలాగే ఒక సంపూర్ణమైన బుర్రకథకంటె ఎక్కువ బుర్రకథలుగాని లేక మూడు చిన్న బుర్రకథలకంటె ఎక్కువ బుర్రకథలుగాని పంపకూడదు. రచయితనూ వారి పోరసంబంధముల శాఖ డైరెక్టరుకు 1955 డిసెంబరు 1 తేదీలోగా చేరవలెను.

పి. సి. సి. కార్యవర్గం, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీల సమష్టి సమావేశం

హయిద్రాబాద్, సెప్టెం 23

హైద్రాబాద్ రాష్ట్రంలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టుట, ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర ద్వితీయ పంచవర్ష ప్రణాళికను కుదించిన పిదపగల ప్రస్తుత స్థితిగతుల గూర్చి నేడు పి.సి.సి. కార్యవర్గం మరియు కాంగ్రెసులెజిస్లేచర్‌పార్టీలు చర్చించినవి.

ఈ సమష్టి సమావేశం దాదాపు ఒక సంవత్సరం తరువాత ఇప్పుడు జరిగినది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సైజు తగ్గించబడకుండా ఉండుటకై గట్టి ప్రయత్నం చేసినదని రామకృష్ణారావుగారు సూచించారు. ఈ ప్రణాళికా మొత్తం రు. 105 కోట్లను సరిగా ఖర్చుచేసిన అన్ని రంగములలో గమనార్హమైన అభివృద్ధి సాధ్యంకాగలదని అభిప్రాయ పడినారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం మరియు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమష్టి సమావేశం జరిగి ఉదయం జరిగి సమావేశం ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ప్లానింగ్ కమిషన్ చేసిన కుదింపు దృష్ట్యా రాష్ట్రద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని ప్రధానాంశాలు వివరించారు.

ఈ సమష్టి సమావేశంలో హయిదరాబాదు రాష్ట్రమందు మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టేసమస్య గూర్చి చర్చింపబడినది. ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీలమధ్యసమన్వయం పరస్పర భేదాభిప్రాయం ఏమీలేదని, ఎప్పుడు యే విధంగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలో తేల్చబడవలసి ఉన్నదని అన్నారు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థపై భారాన్నిచేసే యీ సమస్యను గూర్చి కాంగ్రెస్ వ్యవస్థ మరియు శాసనసభా విభాగాలు ఉద్వేగ రహితంగా నిష్పాక్షికంగా చర్చించవలసి ఉన్నదని ముఖ్యమంత్రి అభిప్రాయపడినారు. ఇంకా ఇలాతెలిపారు:

ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై క్షుణ్ణంగా చర్చించిన మీదట కాస్త్రాలికంగా దీనివ్యయం రు. 105 కోట్లకు కుదింపబడినది. ముసాయిదా ప్రణాళికలో రు- 357.53 కోట్ల ప్రతిపాదనలు ఉండెను. రాష్ట్రప్రభుత్వం ఈ ప్రణాళికా స్వరూపం తగ్గకుండా ఉండాలని చేసిన ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. మనకు అందుబాటులోనంతగా ఆర్థిక సత్తా లేదు. ఈప్రణాళికా మొత్తంలో స్వల్పకాలిక అప్పులు మరియు బహుమతులు లేవు. కాని చేర్చిన ప్రణాళిక రు- 154 77 కోట్లకు రాగలదు.

హయిద్రాబాద్ రాష్ట్రపు తొలి ప్రణాళిక రు. 56 98 కోట్లకు దానితో పోల్చిచూచుకొన్న ఈరెండవ ప్రణాళిక రెండింతలుగాకలదు. ఈ మొత్తాన్ని మనం సరిగా ఖర్చుచేసిన అన్ని రంగములలో గమనార్హమైన అభివృద్ధిని సాధించవచ్చును.

ప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ శాఖ కాస్త్రాలికంగా ప్రణాళిక మొత్తాన్ని వివిధ అభివృద్ధి పనులకై ఇలా అలాట్ చేసినది:-

వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి రు. 13 కోట్లు పంటాయితేలు రు. 2 41 కోట్లు ఎన్.ఇ.ఎస్. మరియు కమ్యూనిటీ ప్రాజెక్టులు రు. 33.54 కోట్లు (నందికొండ ప్రాజెక్టుకయి 13 కోట్లు పూర్ణాప్రాజెక్టు 5 కోట్లు తుంగభద్ర ప్రాజెక్టు 9 కోట్లు కలుపుకొని) విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు రు. 13.25 కోట్లు పరిశ్రమలు రు 6 కోట్లురవాణా రు 4 50 కోట్లు విద్య రు. 8 80 కోట్లు, వైద్య ప్రజారోగ్యం రు. 6.50 కోట్లు, పౌరుకు జరిగిన తరగతులు షెడ్యూల్డు తెగలు రు. 1 కోటి సాంఘిక సేవ గృహవసతి కార్మిక సంక్షేమం రు. 4 కోట్లు చిల్లర రు- 2.50 కోట్లు మొత్తం రు- 105 కోట్లు.

పై మొత్తంకాక యితరములు మరియు ప్రజలు స్థానిక సంస్థల విరాళాలద్వారా రు. 49.77 కోట్ల మేరకు ఈవిధంగా సంపజరిగినది:- వ్యవసాయ సేద్యములకింద అప్పులు రు. 12 కోట్లు సహకార సేద్యములకై అప్పులు రు. 9 కోట్లు, కమ్యూనిటీ ప్రాజెక్టులు ఎన్. ఇ-ఎస్-కై అప్పులు రు 6.83 కోట్లు, స్థానిక అభివృద్ధిపనులు రు. 5 కోట్లు, భారీపరిశ్రమలకై అప్పులు రు. 11.30 కోట్లు. (ఇందు బొగ్గుగనులకు రు. 9 కోట్లు, బంగారు రు 50 లక్షలు ప్రాగా టూల్స్ రు. 50 లక్షలు సహకార చెరకు ఫ్యాక్టరీ రు. 20 లక్షలు చర్మ పరిశ్రమ రు. 10 లక్షలుకలవు) స్థానిక సంస్థలు మరియు ప్రజల విరాళాలు కుంటిటి నరళగా అనుబంధ సేద్యములకై రు. 2 కోట్లు, ఇతరములు రు. 3.61 కోట్లు. (యు-పి-ఐ)

గోవాసమస్య శాంతి మార్గాన నే

కటక్‌లో ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటన

కటక్, సెప్టెంబర్ 23

భారతదేశంలోని పోర్చుగీస్ స్థావరాలనుగోవాడయ్యూ డామాలను భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపి ఆక్రమింపబోదని ప్రధాని నెహ్రూ నేడు పునరుద్ఘాటించారు-

ఇక్కడ జిల్లా మధ్యాహ్నం ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ గోవా సమస్యను ప్రస్తావించారు. "గోవా మొదలగు పోర్చుగీస్ స్థావరాల నేరు కాకున్నా నే వణ్ణ నా విముక్తం చేయవలసి ఉన్నమాట నిజమే. భారత ప్రభుత్వం సైన్యాలు పంపిన ఈపని తీరుగా పూర్తి కాగలదు కూడాను. కాని ఈసమస్య శాంతియుతమైన పద్ధతులలో పరిష్కరింపబడాలా లేక సైనికచర్యద్వారానా అనేదే మనముందు ఉన్న ప్రశ్న. మనం ఈసమస్యాపరిష్కారానికైసైనిక చర్యకు దిగలేదు కేవలం సంకల్పాన్ని చర్యల తీసుకొన్నాం. ఆర్థిక ఆంక్షల విధించాం. ఇంకా మనముందుపలుచే చర్యలతీసుకోవాలో ఆలోచిస్తున్నాం" అని అన్నారు.

గోవాలో సత్యాగ్రహం చేయడానికి సూర్పి ఈ సత్యాగ్రహం సరియైన పద్ధతులో జరుపబడలేదని నెహ్రూ అన్నారు- "ఆగస్టు 15వ తేదీనాటి సత్యాగ్రహం బొంబాయిలో హింసాకాండకు దారితీసినది- నుండా చర్యలకు పలుపురుదిగారు- శాంతి భద్రతల లెక్కించలేదు- అందువల్ల ప్రభుత్వం సత్యాగ్రహం సరియైన పద్ధతులో జరుపబడాలని తలచినది- గాంధీజీ నిర్వచనం ప్రకారం సత్యాగ్రహం కలుపుని నైతికపక్షానికి దీంపి శాంతియుత మార్గాలద్వారా అతన్ని జయించగలిగేవరకు ఉండాలి- గాంధీజీ సహితం తప్పుతోవన పట్టిన సమయాలలో దానిని ఉపసంహరించారు-"

ఖాది, గ్రామపరిశ్రమల బోర్డు బిల్లు

హైద్రాబాద్, సెప్టెంబర్ 23

వాణిజ్య పరిశ్రమల మంత్రి వినాయకరావు విద్యాలంకార్ ప్రతిపాదించిన హైద్రాబాద్ ఖాదీమరియు గ్రామపరిశ్రమల బోర్డు బిల్లు ప్రథమ పరిశీలనకు రాష్ట్ర శాసనసభ పూనుకొన్నది.

ఈ బిల్లు స్టాట్యుటరీ బోర్డు స్థాపనకై ప్రవేశపెట్టబడుతున్నదని ఈ బోర్డుకు ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల అభివృద్ధి బాధ్యత అప్పగించ బడగలదని శ్రీ వినాయకరావుగారు తెలిపారు. ఈ పరిశ్రమల అభివృద్ధికై ఇతరస్కీములు సిద్ధంచేసి అమలు జరుపగలదు. ఈబోర్డులో అధికారులకు అనధికారులకు (పాతినిధ్యం ఉంటుంది. దీనికి మంత్రి చైర్మన్‌గా ఉంటారు.

ఇటీవలనే ఇట్టిబోర్డు స్థాపనకై రాజప్రముఖ్ ఒక ఆర్డినెన్సుజారీచేశారు. దానిస్థానే ఈబిల్లు ప్రవేశపెట్టబడుతున్నది.

పక్షప్రతిపక్షనాయకులు వి. జి. దేశ్‌పాండే ఈబిల్లుపై మాట్లాడుతూ, ఈ బిల్లు ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల సమైక్య అభివృద్ధికై సరియైన అనుకూల వాతావరణాన్ని సృష్టించవలసిన, ఖాదీ పెద్ద పరిశ్రమలలో ఒకటని దీనికై ప్రత్యేక ప్రాధాన్యాన్ని ఇచ్చి ఈ బిల్లులో చేర్చవలసిన అవసరం లేదని, ఈబోర్డు కాంగ్రెస్ పార్టీని బలపరచుకొనుటకు ఉద్దేశింపబడినదై ఉండవచ్చునని ఆరోపించారు

"స్వాతంత్ర్యానికి పూర్వపురోజులలో ఖాదీ గ్రామ పరిశ్రమలకు కొంత ఆర్థిక అంతరగడ్డంనబడుతూనాఉండేది. కాని నేటి మారిన పరిస్థితులలో మనం మన పూర్వాభిప్రాయాల సవరించుకొని విడిగ క్రొత్తప్రాతిపదికపై అభివృద్ధి పరచవలెను." అని అన్నారు దేశ్‌పాండే.

ఉద్ధవరావు పాటిల్, కె. ఆనందరావు, కె- వెంకట్రామారావు మొదలగు ప్రతిపక్షసభ్యులు ఈ బిల్లును విమర్శించారు- దీనిని ప్రవేశపెట్టవలసిన అవసరము లేదన్నారు-

కాంగ్రెసు సభ్యులు రుక్మాజి పటేల్ రతన్‌లాల్‌కొటేచా ఈబిల్లును ఆహ్వానించారు. ఇది గ్రామ పరిశ్రమల స్థిరమగు పునాదులపై ఉండగలదని అన్నారు- ఖాదీ ఒక ప్రత్యేక రాజకీయ పక్షపు సొత్తుకాదని అది ఖాదీ మరియు గ్రామ పరిశ్రమలని రుక్మాజి వాదించారు.

కాసనసభ సమావేశం రేపు 2.30 గంటలకు హైదరాబాదు సమావేశము-

అధిక వర్షాలవల్ల 5 జిల్లాలకు నష్టం

ఖరీఫ్ పంట పలుతావుల్లో నష్టమైనదని ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, సెప్టెంబర్ 23

బిదర్ జిల్లాలో ఇటీవల వర్షాలవల్ల పద్దెనిమిది మంది మరణించారని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు నేడు అసెంబ్లీలో వివరించారు.

అధిక వర్షాలవల్ల ఏర్పడిన పరిస్థితి శాసనసభలో వివరిస్తూ శ్రీ రామకృష్ణారావుగారు రాష్ట్రపు పలుభాగాలలో ఖరీఫ్ పంట నష్టమైనదని ఈ నష్టం మరట్వాడా ప్రాంతంలో అధికమని, మరట్వాడాలోని నాందేడు జిల్లాయందు కన్నాడక ప్రాంతంలోని ఒక జిల్లా ఈ వర్షంవల్ల ఎక్కువగా నష్టపోయినవని అన్నారు.

ప్రతిసంవత్సరం కురిసేదానికన్నా ఈ ఏడు రాష్ట్రంలో వర్షపాతం అధికమేను. బిదర్ జిల్లాలో ఈనెల 14 వ తేదీ వరకు 59 అంగుళాల వర్షం కురిసినది. సాధారణంగా ఈ జిల్లాలో 30 అంగుళాల వర్షపాతమే ఉండవలసినది. లాతూర్ ఉస్మానాబాద్‌లలో 5 వందల ఇంచుల నష్టమైనది. అదిలాబాద్ జిల్లాలో 25 చెన్నులు తెలిసినవి.

పశువులు ఈవర్షాలవల్లనష్టపోయినారు.

ప్రభుత్వం వర్షాలవల్ల నష్టపడిన వారికై చేస్తున్నసహాయాన్ని తెలుపుతూ ముఖ్యమంత్రి వ్యవసాయదారులకు తకావీ అప్పులు ఇచ్చుటకై రు. 5 లక్షలు మంజూరు చేయబడినవని, ఉస్మానాబాద్‌కు 17 లక్షల పర్యంతికి 5 లక్షల తక్షణసహాయానికై ఇవ్వబడినవని పశువులకై సాంఘిక సేవాశాఖ రు. 12500 అలాట్ చేసినదని తెలిపారు. వ్యవసాయదారులకు విత్తనాలనుగూర్చి యోచనలనినదిగా వ్యవసాయ శాఖకు ఉత్తర్వు ఇవ్వబడినది. వర్షాలవల్ల నష్టపడిన అయిదు జిల్లాలలో అభివృద్ధి పనుల ప్రారంభించుటకై డెవలప్ మెంట్ కమీషనర్‌కు రు. 50 లక్షల అప్పగించబడినది. నిరుద్యోగులుగా ఉన్న వనివారలకు పనులుచూపుటకై పి. డబ్ల్యు. డి. మరియు స్థానిక అధికారులకు ఉత్తర్వులు ఇవ్వబడినవి. ప్రభుత్వము నకు పక్షవారి నివేదికల అందచేయవలసినదిగా ఈ జిల్లా కలెక్టర్లు కోరబడినారు. నాందేడ్ అభివృద్ధి పథకానికి రాష్ట్రప్రభుత్వం నిధులు తగినంగా తెలియరాలేదు.

దానంతటదే కాలిన తుపాకి

కానిస్టేబిల్ మరణం

వెంకటగిరి, సెప్టెం 23

వెంకటగిరి సిటీ పోలీస్ స్టేషన్ సాయుధ రిజర్వు దళానికి చెందిన ఉండవల్లి కానిస్టేబిల్ ప్రమాదవశాత్తూ తనకు పాకిలో తనకు కాల్చుకొన్నాడు.

సోమవారం సాయంత్రం పని నిర్వహించుకొని యింటికి వస్తున్న ఆ కానిస్టేబిల్ తుపాకిని అదుపులో ఉంచుకొనగలంతగ ప్రయత్నిస్తే ఆకస్మికంగా పాకి కాల్చినది. అతనిని అదుపరికి కొనిపోగా అప్పుడవసరపోయాడు.

గోడమాలి ముగ్గురు మరణం

మద్రాసు, సెప్టెం 23

పరమకుడి గ్రామంలో నిన్న గోడమాలి గురుస్వామి (31), తన మనుమల్ [25] అనే దంపతులు, వారి రెండేళ్ళ కుమారుడు దనపోయారు.

పాలిత్రిక అంతరగడ్డంనబడుతూనాఉండేది.

కాని నేటి మారిన పరిస్థితులలో మనం మన పూర్వాభిప్రాయాల సవరించుకొని విడిగ క్రొత్తప్రాతిపదికపై అభివృద్ధి పరచవలెను." అని అన్నాడు దేశ్‌పాండే.

ఉద్ధవరావు పాటిల్, కె. ఆనందరావు, కె- వెంకట్రామారావు మొదలగు ప్రతిపక్షసభ్యులు ఈ బిల్లును విమర్శించారు- దీనిని ప్రవేశపెట్టవలసిన అవసరము లేదన్నారు-

కాంగ్రెసు సభ్యులు రుక్మాజి పటేల్ రతన్‌లాల్‌కొటేచా ఈబిల్లును ఆహ్వానించారు. ఇది గ్రామ పరిశ్రమల స్థిరమగు పునాదులపై ఉండగలదని అన్నారు- ఖాదీ ఒక ప్రత్యేక రాజకీయ పక్షపు సొత్తుకాదని అది ఖాదీ మరియు పరిశ్రమలని రుక్మాజి వాదించారు.

కాసనసభ సమావేశం రేపు 2.30 గంటలకు హైదరాబాదు సమావేశము-

జూదాల నిరోధం

బిల్లు ప్రవేశపెడతామని బెంగాల్ నిర్ణయం

కలకత్తా, సెప్టెం 23

గుర్రపు పందెములను కంట్రోలు చేయడానికి అన్నిరకాల జూదాలను కంట్రోలు చేయడానికి రెండు ప్రత్యేక బిల్లులు వచ్చే బెంగాల్ శాసనసభలో ప్రవేశపెట్టబడుతాయని ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ నిన్న శాసనసభలో ప్రకటించారు.

ఈ బిల్లుల్ని ప్రభుత్వం తయారు చేసినదని ఆయనన్నారు.

29వ తేదీన ఘనవైద్యునిరాక!

కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ వైద్య జ్ఞానసంపన్నులు ప్రపంచప్రఖ్యాత "నవరత్నకల్ప" కనుగొట్టినవారు హైదరాబాదు వచ్చుచున్నారు.

విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం, బెంగళూరు, మైసూరు, కోయంబుత్తూరు, తంజావూరు, తిరుచినాపల్లి, తంజావూరు, కాలికట్, ఎర్నాకులం, త్రివేండ్రం, నాగర్‌కోయిల్, తిరునల్వేలి, కొట్టాయమ్‌లనుండి వచ్చుచున్నారు.

హైదరాబాదులో ప్రతిరోజు 29 వ తేదీన

కాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠీరోడ్, ఫోన్: 5591.

ఉ॥ 9-30 నుండి 12-30 వరకు సా॥ 4-0 నుండి 7-30 వరకు వారిని కలుసుకొని సలహాపొందుడు. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణముచేయుదురు-

"నవరత్నకల్ప" వాడండి-

రవలు, రత్నములు, మూత్ర ముడుపు పట్టు, గోమేధికము, నీలము, నీలమణి, వజ్రాలు తొమ్మిది విలువగల రాళ్ళు కలిగినది.

స్త్రీలకు, పురుషులకు సమానముగా:- నుండెబల్బు, హిస్టీరియా. వరములలో మొలలు, జీర్ణవము పటుత్వము, అతిమూత్ర వ్యాధి. మతిమరుపు, నత్తురుపెడి పోవుట అజీర్ణవ్యాధి.

ఈ మందును ఉపయోగించండి.

సుస్థిర ఆరోగ్యము పొందుటకు ఇది ఒకటే మందు.

అన్ని క్యాన్సర్ల అడ్డుకులకు, మరియు అధిక రక్తపోటు నివారణకు

Nava ratna kalpa-pharmacy Jullundur City (India)

గ్యారంటీ:- నవరత్న.

సెంట్రల్ రైల్వే టెండరు

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, సెంట్రల్ రైల్వే, విక్టోరియా టర్మినస్, బొంబాయిలోని గ్వాలియర్, ఇద్దేరా, హైదరాబాద్, అహమదాబాద్, కాజీపేట్, సికింద్రాబాద్, డాక్‌యార్డు రోడ్, మూర్తజాపూర్, జాన్సీ జంక్షన్ వద్ద నిలకొల్పబడిన స్టాక్ పనిముట్లు మరియు ఉపకరణములలో విద్యుచ్ఛక్తి ప్రవేశపెట్టుటకుగాను టెండర్లు" అని వారి సెంట్రల్ రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, బొంబాయి వారి పేరటికి వారి కార్యాలయములో 1955 నం॥ అక్టోబరు 25 వ తేదీ సా॥ 3.0 గంటలవరకు అందునట్లు పంపవలెను. టెండర్లు అదేరోజున సాయంత్రము 3.0 గంటలకు తెరువబడును. టెండరుదార్లు ఏ పక్షమైనా పనిలో పని కొరకుగాని లేదా వారి యిష్టమైనచో అన్ని స్టేషనులలో పనికొరకుగా పేర్లను పెట్టుకొనవచ్చును.

టెండరు ఫారములు వివరములు మొదలైనవి ప్రతిస్టేషనుకు నెట్టుకిక్కంటికి రు 2/-/పనగదుగాని లేక ఇండియన్ రైల్వేస్ ద్వారాగాని సెంట్రల్ రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ బొంబాయి వారి కార్యాలయములో చెల్లించి పొందగలరు. ఈ పైకము వాపసు యివ్వబడదు.

సమ్మెకు ఎలాంటి నిజ కారణము లేదు

రా. 7-52 మూల రా. 8-25 సా. వ. 6-38 మీ; 8 24 వరకు.

జన్మ - బుద్ధి

మనకు మంచి బుద్ధి కలిగితే, పూర్వజన్మంలో పుణ్యకర్మ చేసినామని మనం భావించవలెను. పాపం చేయవలెననే బుద్ధి కలిగితే, వెనుకటిజన్మలో దుష్కర్మ జేసితిమని భావించవలెను.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబరు 24 శనివారము

చేతిపనులు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చేతిపనులకు హైద్రాబాద్ రాష్ట్రంలో స్థానమున్నది. ఇందులో ముఖ్యంగా బిద్రీ సామానులను, నిర్మల్ కొయ్య వస్తువులను, బారంగా బాడ్ హిమ్రూ మున్నగు నేత బట్టలను మున్నగువానిని ప్రత్యేకంగా పేర్కొనవచ్చును. వీటి ఉపయోగము భారతదేశములో కొంతవరకు తగ్గిపోయినా అమెరికా మున్నగు విదేశాలలో వీని అమ్మకం ప్రారంభమైన కారణాన జీర్ణించిపోతున్న యీ పరిశ్రమలను పునరుద్ధరించుటకు భారత ప్రభుత్వము సర్వవిధాల సహాయ పడుతున్నది. ప్రజలలో యీ వస్తువుల ప్రచారం గావించుటకై నేటినుండి సెప్టెంబరు 30వ తేదీ వరకు అఖిల భారత కుటీర పరిశ్రమల సప్తాహం జరుగుచున్నది. ఈ కార్యక్రమాలలో పాల్గొని కుటీరపరిశ్రమల నెదుర్కొంటున్న యిబ్బందులను గ్రహించి తన్నివారణోపాయాలను కనిపెట్టేబాధ్యత అందరిపైవుంది.

భారతప్రభుత్వంవారి పరిశ్రమలను అభివృద్ధి పరచుటకై లక్షల రూపాయల గ్రాంటులు అప్పులు యిస్తూ సహకార సంఘాలను ప్రోత్సహిస్తున్నారు. ఈ సహాయాన్ని సద్వినియోగము చేసుకొనే బాధ్యత యీ పరిశ్రమలలో పనిచేసే కార్మికులలోపాటు కుటీర పరిశ్రమల అభివృద్ధికై పాటుబడే కార్యకర్తలందరిపైవుంది, కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచుటలో వారి బాధ్యత తీరిపోదు. ఉత్పత్తిఅయ్యే వస్తువులను, విక్రయించే మార్గాలను అన్వేషించవలెను. గృహ పరిశ్రమలను పోషించే బాధ్యత కాంగ్రెసు వాదులపై అధికంగా వుందని పేరుగా చెప్పవలసిన అవసరముండబోదు. ఖాదీ పోషణలో నిమిడియున్న ఆర్థిక సిద్ధాంతమే కుటీర పరిశ్రమల పోషణలో నిమిడియున్నది. ప్రస్తుతము జరుగుచున్న సప్తాహం కుటీర పరిశ్రమలపట్ల ప్రజాదరణను అధికము చేయగలదని విశ్వసిస్తున్నాము.

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

అన్ని జిల్లాలతో పాటు 1954 డిసెంబరు నెలలో ప్రారంభమైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు ఈ నెల 22 వ తేదీతో సమాప్తమైనవి. అంటే యీ యెన్నికలు సుమారు 10 నెలలు జరిగినట్లు స్పష్టంకాగలదు. దీన్ని బట్టి యీ జిల్లా కాంగ్రెసు యెన్నికల ప్రాముఖ్యము వ్యక్తంకాగలదు. కాంగ్రెస్ సంస్థలో యితరులు ప్రవేశించకుండా ఆవకతవక మార్గాలవల్ల నిరోధిస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెసుతోపాటు ఖమ్మం జిల్లానే జాగీరుగా మార్చుకున్న శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ రావుగారి ఓటమి ఆంధ్రప్రాంతంలో నొక నూతన ఉత్సాహానికి దారితీయగలదని చెప్పవచ్చును. అన్ని వైపులనుండి సహాయాన్ని బడసి అన్ని పద్ధతుల నవలంబించినా శ్రీ బొమ్మకంటి ఓటమి తప్పలేదు. వీరి వర్గాన్ని యెదిరించినవారు పడ్డ శ్రమ, యెదుర్కొన్న యిబ్బందులు యితరులూహించుట శక్యం కాదు.

ఇప్పుడైనా శ్రీ బొమ్మకంటి తన నిజమైనశక్తిని, యెదుటి వారి బలాన్ని గుర్తించుకొని ప్రజాస్వామ్య పద్ధతికి భంగం వాటిల్లకుండా ప్రవర్తించుట అవసరం. అన్నిచోట్లలో రాజీ సాధ్యమైనా యిచ్చుట బొమ్మకంటి అందుకు అంగీకరించలేదు. తోటి కాంగ్రెసు కార్యకర్తల పట్ల కొంత సుహృద్భావాన్ని కనబరచియుండినయిట్టి అవాంతరం కలిగియుండకపోయెడిది.

నూతనంగా ఎన్నుకోబడిన వారు గతాన్ని విస్మరించి అన్ని వర్గాల సహకారాన్ని గైకొన్న విశాలహృదయంతో కార్యనిర్వహణకు బూనుకొనెదరని నమ్ముచున్నాము.

వరకట్న నిషేధం

యు.పి. కౌన్సిల్‌లో అనధికార తీర్మానం

లక్నో, సెప్టెం 23

వరకట్నాన్ని నిషేధించడానికి ఉద్దేశించబడిన ఒక అనధికార బిల్లు నిన్న యు. పి. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో వివాదాస్పదమైన అభిప్రాయాలకు దారితీసింది. ఈబిల్లును సెలక్టు కమిటీకి నివేదించాలని శ్రీ పి. ఆజాద్ (కాం) ప్రతిపాదించారు.

కొందరు సభ్యులు బిల్లుకు మద్దతు పలికారు. మరికొందరు వరకట్నంలాంటి దురాచారాన్ని దేశంలో శాసనం ద్వారా నిషేధించలేమన్నారు.

సభలోని ఖైదీకమహిళాసభ్యురాలు శ్రీమతి కాదావతి అగర్వాల్ బిల్లుకు ఆహ్వానించారు.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సర్వానందసింగ్ జోక్యం కలిగించుకొని హిందూ కోడ్ బిల్లు ఈ అంశాన్ని కూడ నిరాకరిస్తుందని, శాసనం అవసరమైతే అఖిలభారత స్థాయిలో జరగాలని అన్నారు.

జాతీయ వలంటీర్ శిబిరాలు

హైదరాబాద్, సెప్టెం 23

జాతీయ వలంటీర్ శిబిరాలు అక్టోబరు 1 నుండి 31 వరకు వరంగల్, నిజామాబాద్ లలోను; నవంబరు 15 నుండి డిసెంబర్ 14 వరకు ఉస్మానాబాద్, కరీంనగర్ లలోను నిర్వహించబడగలవు.

హైదరాబాదులో లింగంమార్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 23

కుతుబ్‌షాహీ మెహిందిలో నివసిస్తున్న ఉస్మాన్‌గంజ్ కిరాణా వ్యాపారి శ్రీ దండపల్లి శ్రీనివాస ముదాడ (రాజస్థానీ) కుమార్తెఅయిన 10 సంవత్సరాల వయస్సుగల కుమారి కమల బాలుడుగా మారిపోయింది. ఈ మార్పు పంచమిరోజున జరిగినదట.

నేటి ఉదయం తన "బాలిక"ను ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా మార్పు పూర్తయినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

ఈ బాలిక ఎన్నడూ పాఠశాలకు వెళ్ళలేదని ఆమె తాత తెలియజేశాడు. ఒక ప్రయివేటు ఉపాధ్యాయుడు ఆమెకు హిందీలో విద్యాబోధన చేశాడు.

కలిదండ్రులు ఆ బాలికకు రామచంద్రర్ అని నామకరణం పెట్టి దుస్తులు, కటింగ్‌లు కత్తిరించుటకు అనుగుణంగా మార్చారు. అనేకమంది వ్యక్తులు చూడడానికి వస్తున్నారు. శాంతి భద్రతల్ని పరిపాలించడానికి పోలీసులు నియమించబడినారు.

కర్నూలు సగర పారిశుద్ధ్యం

ఆంధ్ర ప్రజారోగ్యమంత్రి హెచ్చరిక

కర్నూల్, సెప్టెం 23

ఆంధ్ర ప్రజారోగ్య శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావుగారు కర్నూలు నగరంలో పారిశుద్ధ్యం సరిగా లేనందుకు మున్సిపాలిటీని హెచ్చరిస్తూ నగర పాలకుడ్యాన్ని అక్టోబరు 7 లోగా అభివృద్ధికి తేనిపక్షంలో తీవ్ర చర్యలు తీసుకోవలసివస్తుందని హెచ్చరించారు. ఆరోజున ప్రజారోగ్య మంత్రి వెంకటరావుగారు స్థానిక స్వపరిపాలనమంత్రి శ్రీ॥ ఎ. బి. జాగేశ్వరరావుగారితో పాటు కర్నూలు నగరాన్ని పరిశీలిస్తారు.

ఆంధ్ర శాసనసభ్యుల ఆరోగ్యపరిశీలనకై ఆంధ్ర ప్రభుత్వం ప్రత్యేకముగా ఒకడాక్టరును ఏర్పాటుచేసింది.

తమకు నియోజక వర్గాల్లోని వైద్య, సబ్‌వైద్యకు ఎక్స్ అఫీషియో అధికార విషయార్థులుగా ఆంధ్ర శాసన సభ్యులు నియమించబడ్డారు.

3500 చదరపు మైళ్లను తుడిచిపెట్టి 23 లక్షల మంది కడుపుకొట్టిన ఒరిస్సా వరదలు

సత్యాగ్రహం చేస్తాం, రాజీనామా లిస్తాం

బళ్ళారి జిల్లాను ఆంధ్రలో కలిపేట్లయితే కన్నడిగుల బెదిరింపులు

బళ్ళారి, సెప్టెం 23

బళ్ళారి, బాగేపల్లి, కిరుగుప్పలూలాలను ఆంధ్రరాష్ట్రంలో కలుపాలని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం సిఫారసు చేసినట్లు తెలిసినవార్తలను ఆధార పరచుకొని ఇక్కడ రాజకీయ వర్గాల్లో నైరాశ్యం ప్రబలింది. ఈ తాలూకాలు ఆంధ్రరాష్ట్రములో చేర్చబడ్డయితే కర్ణాటకనాయకులు సత్యాగ్రహం చేస్తారట.

బళ్ళారి జిల్లాలను ఆంధ్రలో కలిపితే తీవ్ర పరిస్థితులు ఏర్పడగలవని హెచ్చరిస్తూ బళ్ళారిజిల్లా కర్ణాటక చర్యనమితి ఫజల్ అలీ కమీషనుకు తంతి పంపారు. ఈ తాలూకాలను ఆంధ్రలో కలుపడానికి ఈ తాలూకాల్లోని 9 లక్షల కన్నడిగులు ఇరవై 20 మంది యువ కర్ణాటక రాష్ట్రప్రజలు భజఅలీ కమీషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉన్నారట.

బళ్ళారి జిల్లాలు ఆంధ్రలో కలిపితే కన్నడిగ కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ నుండి రాజీనామా ఇస్తామని బెదిరిస్తూ ప్రధానమంత్రికి కూడా ఉత్తరాలు వ్రాశారట.

(యు.పి.ఐ.)

మాస్కోలో భారత చేత పరిశ్రమల ప్రదర్శనం

న్యూఢిల్లీ, సెప్టెం 23

భారత ప్రభుత్వ ఉత్పత్తిశాఖ ప్రతినిధివర్గం మాస్కోలో శ్రీ టి. వెంకటాచలం నాయకత్వాన ఒక భారతదేశ పరిశ్రమల ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నది. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం వారు, ఢిల్లీలోని అఖిలభారత చేతిపరిశ్రమలబోర్డు, రష్యా వాణిజ్య చేంబరు వారు యీ పరిశ్రమల ప్రదర్శనానికి చేయూతనిస్తున్నారుగోర్కీ పార్కులో యీ ప్రదర్శనం ఏర్పాటుకుగున్నది.

భారతదేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన అనేక చేతిపరిశ్రమలలో ఉత్పత్తి అయిన 22 వేల నమూనాలు ఇందు ప్రదర్శింపబడగలవు.

సాధారణ ఐరోపా రాజ్యాల రక్షణ పథకం

రష్యాకు డల్లెస్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, సెప్టెం 23

ఐరోపాలోని అన్నిరాజ్యాలకు సంబంధించేట్లు సాధారణ ఐరోపారక్షణ పథకాన్ని పశ్చిమ రాజ్యాలు ప్రతిపాదించగలవనీ దీనివల్ల రష్యాకు క్రొత్త హామీలు కొన్నిలభిస్తాయనీ అవకాశాన్ని జారవిడుచుకోకుండా రష్యా అక్టోబరులో జరిగేవిదేశాంగమంత్రుల సమావేశమందు సాధారణ ఐరోపా రక్షణ పథకంక్రింద జర్మనీ నమైక్యతకు అంగీకరించితే మంచిదనీ అమెరికా స్టేట్ సెక్రటరీ జాన్‌ఫాస్టర్ డల్లెస్ నిన్న ఐక్యరాజ్యసమితి సమావేశంలో మాట్లాడుతూ రష్యాకు విజ్ఞప్తి చేశాడు.

ఇటువంటి ఉత్తమావకాశం మరో సారి రాకపోవచ్చునని ఆయన పేర్కొన్నాడు.

జెనీవా సమావేశాల స్ఫూర్తి నజీవంగా ఉంటే ప్రపంచమంతటికీ ప్రయోజనం సిద్ధిస్తుందంటూ ఆయన జనీవా సమావేశం వంటివంటివైతే మూర్ఖ కాంతియుతంగా జరిగేందుకు ఉపయుక్త మౌతుందన్నాడు.

ఆయా రాజ్యాల్లోని అయుధాగారాలు మున్నగువాటి విమాన పరిశీలనను ఐజెన్‌హోవర్ సూచించి ఉన్నాడనీ యింతటితోనే కాక యీ పరిశీలన అనేకరకాల నన్నిహితమై నిరాయుధీకరణకు దారితీయగలదని డల్లెస్ అన్నాడు. జెనీవాలో జరిగిన అణుశక్తి శాస్త్రజ్ఞుల సమావేశ ఫలితాలపట్ల సంతృప్తి వెల్లడిస్తూ డల్లెస్ రష్యా చూపిన సహకారాన్ని అభినందించాడు. ఇటువంటి అణుశక్తి శాస్త్రజ్ఞుల సమావేశమే మరో మూడేళ్ళలోగా ఏర్పాటుచేయవలసి అమెరికా కోరుకుంటున్నట్లుగాను అన్నాడు.

చైనాను గురించి మాట్లాడుతూ డల్లెస్ ఫార్మోజాను స్వాధీనంచేసుకుంటామని చేసిన బెదిరింపులపట్ల అమెరికా వహించిన స్థిరవిధానమే యుద్ధాన్ని నివారించిందనీ అమెరికాలోఉన్న చైనీయులందరూ తమ దేశానికి రోదిస్తే వారికి తప్పక ఆ స్వాతంత్ర్యం ఉందనీ పేర్కొన్నాడు. ఐక్యరాజ్యసమితి చార్టరును పునర్నిర్మించడానికై ఒక సమావేశం ఏర్పాటు చేయాలన్న సిద్ధాంతాన్ని యీ సెషన్‌లో ఆమోదించాలని డల్లెస్ కోరాడు.

ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికి దరఖాస్తు పెట్టు రాజ్యాలకు మంజూరీ లభించేట్లు యీ సెషన్ ఆ దరఖాస్తుల్ని పరిశీలించాలని కొన్ని రాజ్యాల దరఖాస్తులపట్ల సోవియట్ వీటో ఐక్యరాజ్యసమితికి దాని సభ్యులకు ప్రయోజకారిగా ఉండనీ డల్లెస్ అన్నాడు.

సత్యాగ్రహం చేస్తాం, రాజీనామా లిస్తాం

బళ్ళారి జిల్లాను ఆంధ్రలో కలిపేట్లయితే కన్నడిగుల బెదిరింపులు

బళ్ళారి, సెప్టెం 23

బళ్ళారి, బాగేపల్లి, కిరుగుప్పలూలాలను ఆంధ్రరాష్ట్రంలో కలుపాలని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం సిఫారసు చేసినట్లు తెలిసినవార్తలను ఆధార పరచుకొని ఇక్కడ రాజకీయ వర్గాల్లో నైరాశ్యం ప్రబలింది. ఈ తాలూకాలు ఆంధ్రరాష్ట్రములో చేర్చబడ్డయితే కర్ణాటకనాయకులు సత్యాగ్రహం చేస్తారట.

బళ్ళారి జిల్లాలను ఆంధ్రలో కలిపితే తీవ్ర పరిస్థితులు ఏర్పడగలవని హెచ్చరిస్తూ బళ్ళారిజిల్లా కర్ణాటక చర్యనమితి ఫజల్ అలీ కమీషనుకు తంతి పంపారు. ఈ తాలూకాలను ఆంధ్రలో కలుపడానికి ఈ తాలూకాల్లోని 9 లక్షల కన్నడిగులు ఇరవై 20 మంది యువ కర్ణాటక రాష్ట్రప్రజలు భజఅలీ కమీషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉన్నారట.

బళ్ళారి జిల్లాలు ఆంధ్రలో కలిపితే కన్నడిగ కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ నుండి రాజీనామా ఇస్తామని బెదిరిస్తూ ప్రధానమంత్రికి కూడా ఉత్తరాలు వ్రాశారట.

(యు.పి.ఐ.)

ఒరిస్సా మంత్రివర్గంతో ప్రధాని నెహ్రూ చర్చలు: పరిస్థితులపై శ్రీధేబర్ వివరణ

కటక్, సెప్టెంబర్ 23

"వరద ప్రమాదాలవల్ల విపరీతమైన నష్టాలకు కట్టుకొని ప్రజలూ ప్రభుత్వం కూడా ధైర్యంతో నిలబడుతున్నారు. తగిన సహాయం లభించేట్లయితే ప్రభుత్వ యంత్రాంగం కూడా పరిస్థితిని ఎదుర్కోగల స్థితిలో నేనుంది" అని భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీయుత ఎన్. ధేబర్ ఒరిస్సా వరదప్రాంతాల్లో పర్యటించిన అనంతరం పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ తెలిపారు.

శ్రీధేబర్ విలేఖరుల గోష్ఠిలో తెలిపిన అంశాలివి:

"ఒరిస్సాలో వరదలవల్ల కలిగిన నష్టమంతా ఇంకా అందనా వేయవలసి ఉంది. కనుమానివంకమేర వ్యవసాయ పైర్లు, ఇళ్ళు చాలా వరకు నాశనమయ్యాయి. వరదలవల్ల దాదాపు 40, 50 శాతం ఇళ్ళుకూలిపోయాయి. కొన్ని చోట్ల కక్షణం మరుక్షణం కుప్పకూలే స్థితిలో ఉన్నాయి. ఈ వరదల్ల 23 లక్షల మంది ప్రజలు నష్టపోయారు. 3500 చదరపు మైళ్ళ మేర జలమయమైంది. కటక్ జిల్లాలోనే 15 లక్షల మందికి తీవ్రంగా నష్టం జరిగింది. ఈవరద బాధితుల్లో కనీసం 8 లక్షల మందికి మరో 15 దినాలవరకైనా పెద్ద ఎత్తున సహాయం జరగాల్సి ఉంటుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాలకు రవాణాసౌకర్యాలు పునరుద్ధరించే అవకాశం లేదు. కటక్ జిల్లాలోని 487559 ఇళ్ళలో 250000 ఇళ్ళు దెబ్బతిన్నాయి. ప్రభుత్వ సహాయ కార్యక్రమం కూడా ఏమీ తీసికోవడం లేదు. కటక్ జిల్లాలోనే 8వ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇంకా 100 కేంద్రాలు ఏర్పాటు కావలసి ఉంది. ఈ కేంద్రాలకు వంటకానికై 125000 టన్నుల బియ్యం అందజేయబడ్డాయి. 11 మెడికల్ యూనిట్లు పనిచేస్తున్నాయి. అన్ని వరదప్రాంతాలకు పడవలద్వారా రాకపోకల ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన కార్యకర్తగా రాష్ట్రప్రభుత్వం ఆహార సప్లయికి పూనుకున్నది. కలకత్తా, ఖడ్గపురులనుండి రోజూ 2 వేల టన్నుల ఆహార పదార్థాలు చేరుతున్నాయి.

ఒరిస్సాలో అనావృష్టివల్ల 74 వేల టన్నుల ఆహారధాన్యాలు ఇతర ప్రాంతాలనుండి తెప్పించాలని ప్రభుత్వం భావించింది. వరదలవల్ల 45 వేల టన్నుల ధాన్యం అధికంగా తెప్పించాలని నిశ్చయించబడింది. బియ్యం కన్నుధరలకు ప్రభుత్వం అమ్ముతున్నందువల్ల ఏర్పడే నష్టం ప్రతి టన్నుకు 7 రూపాయలు ఉంటుందని అంచనా వేయబడింది.

నెహ్రూ నిన్న వరదప్రాంతాలస్థితి గతులతెలుసుకొని ఒరిస్సామంత్రివర్గంతో రెండు గంటల పాటు చర్చించారు.

(యు.పి.ఐ.)

ఇండియా ఫుట్‌బాల్ ఆటగాండ్రకు శిక్షణ

సోవియట్ నిపుణులకు ఆహ్వానం

మాస్కో, సెప్టెం 23

భారతీయ ఫుట్‌బాల్ ఆటగాండ్రకు శిక్షణ యివ్వడానికి కొందరిని పంపించవలసిందిగా సోవియట్ ఫిజికల్ కల్చర్ అండ్ స్పోర్ట్స్‌కమిటీని ఇండియా కోరినట్లు సోవియట్ యువజనవత్రిక "కోర్సుమోల్స్కయా ప్రవ్దా" నేడు ప్రకటించింది.

రష్యాలో నెలరోజులపాటు నర్యటించిన తరువాత భారతజాతీయ ఫుట్‌బాల్ జట్టుకు శిక్షణయిచ్చే శ్రీ ఎం. దత్తా ఈ విజ్ఞప్తిని చేశారు.

బుధవారంనాడు శ్రీదత్తా మాస్కోనుండి తిరిగివస్తూ సోవియట్ ఫుట్‌బాల్ పద్ధతుల్ని అనుగమన చేసుకోవడం వలన ఇండియాజట్టు మరింత బాగా ఆడగలదన్నారు. భారతీయ ఆటగాండ్రలోఉన్న పెద్దలోపం శారీరక శోషకశక్తి లేకపోవడమని ఆయనన్నారు. ఇండియాలో 60-నిముషాల ఫుట్‌బాల్ ఆటలే ఆడబడటం దీనికి కారణం అని ఆయనన్నారు.

డా॥ భాభా

రష్యానుండి లండన్‌కు రాక

లండన్, సెప్టెం 23

భారత అణుశాస్త్రవేత్త డా॥ భాభా తన రష్యా పర్యటనను ముగించుకొని నిన్న విమానంలో లండన్ చేరారు. మాస్కోకు 100 మైళ్ళ దూరంలోగల అణుశక్తి యంత్రాగారాన్ని డా॥ భాభా యితర భారతీయ శాస్త్రవేత్తలతోపాటు సందర్శించారు.

ఇటీవల జెనీవాలో జరిగిన 'శాంతి కార్యాలయ అణుశక్తి' మహాసభకు అధ్యక్షత వహించిన డా॥ భాభా తాను రష్యాఅణు యంత్రాగారాన్ని సందర్శించడాన్ని గురించి యిలా అన్నారు: "అది చాల చేరువకు కలిగించినది. చాల మంది శాస్త్రజ్ఞులు తాము దానిని చూడాలి-"

డా॥ భాభా చాల రోజులపాటు ఇంగ్లాండులో ఉంటూ ఇక్కడ యున్న పాతమిత్రుల్ని కలుసుకొంటూ అందులో హర్వెల్‌లో స్థాపించిన అణుశక్తి సంస్థ డైరెక్టర్ సర్ జాన్ కాక్‌క్రాఫ్ట్ ఒకరు.

తరువాతి ఆదివారం విమానంలో వెనక్కి వెళుతారు-

లేఖావళి

పాఠశాల ఆవశ్యకత

ఆర్యా!

జానకీపురము గ్రామము రాజున్న పేట తాలూకాలోనిది. గృహ సంఖ్య 180 వరకు, జనసంఖ్య 950 వరకు ఉన్నది. కాని ఇంతవరకు యీగ్రామములో ప్రభుత్వ పాఠశాల లేనందున గ్రామ పిల్లలకు చదువుకునే అవకాశము లేకుండా పోయినది. గ్రామ ప్రజలు చాల ఆందోళనపడుచున్నారు. కొన్ని 500 జన సంఖ్య కలుగిన గ్రామములోనే యిదివరకే బాలురకు పాఠశాలలు ప్రభుత్వము నెలకొల్పినట్లు తెలుస్తున్నది. కాని మా గ్రామ జన సంఖ్య 950 యున్నప్పటికి విద్యాశాఖవారు గమనించలేదు. గత నాల్గు సంవత్సరములుగుండి ఎన్నో దరఖాస్తులు పంపియుంటిమి. కాని ఇంతవరకు విద్యాశాఖవుంచి యీ గ్రామ కమిటీకి యే సమాచారమైన అందకపోయెను.

నేటి ప్రజా ప్రభుత్వము గ్రామప్రజల కుండేదిన్నయిబ్బందులను గమనించలేకపోవుట అర్థంకుటలేదు. పైవిషయములు ప్రభుత్వము గమనించి వెంటనే విద్యాశాఖవారు ఒక సింగిల్ టీచరు స్కూలు అయినా ప్రస్తుతము స్థాపించి ప్రజల ఆందోళన తొలగించవలెనని మనవి చేయుచున్నాము.

ఇట్లు

జానకీపుర ప్రజలు

గోవామృతవీరులకు జోహార్లు

ఆంధ్ర శాసన సభ తీర్మానం

హైదరాబాద్, సెప్టెం 23

నిన్న ప్రారంభమైన ఆంధ్రశాసన సభ గోవా తృతీయలవల్ల సాధుభూతి గౌరవాలను ప్రదర్శిస్తూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. ముఖ్యమంత్రి శ్రీ వి. గోపాలరెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించారు. పిమ్మట సభవారు గోవా పోరాటంలో అమరులు జానినవారి ఆత్మశాంతికై రెండు నిముషాలు మౌన ప్రార్థన నలిపారు.

ఆంధ్రప్రభుత్వం అక్టోబరు 31 తో గడువు ముగియనున్న మున్సిపల్ కౌన్సిళ్ళను 1953 జూన్30వరకు పొడిగించడానికి నిశ్చయించింది. అనేక మున్సిపాలిటీల్లో వార్డుల పునర్నిర్మాణం పూర్తి చేయడానికి వీలుగా యీగడువు పొంగించబడింది. 1953 మే, జూన్ నెలల్లో క్రొత్త ఎన్నికలు జరుగుతాయి. 1953 జూలైలో క్రొత్త కౌన్సిళ్ళు అధికారంలోకి వస్తాయి.

పుదుచ్చేరి రాష్ట్ర ప్రణాళిక

6 కోట్ల అంచనాతో ప్లానింగ్ కమిషన్ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెం 23

పుదుచ్చేరి రాష్ట్రం తయారు చేసిన 9 కోట్ల ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మూసాయిదాను ప్లానింగ్ కమిషన్ పరిశీలించి 6 కోట్ల వరకు కుదించి చేయవలసిందిగా కోరింది.

193 చదరపుమైళ్ళు కల ప్రాంతంలో ఉన్న మూడులక్షల జనాభాకు యీమాత్రం అంచనా సరిపోగలదని భావించబడుతున్నది.

పుదుచ్చేరి పోర్టువద్ద క్రొత్తవంతెన స్తంభాన్ని నిర్మించడానికి 20 లక్షల ఖర్చును కూడా యీ ప్రణాళికలో కేటాయించి వుంచబడింది.

పాకిస్థాన్‌కు పోర్చుగల్ విరాళం

లిస్బన్, సెప్టెం 23

లిస్బన్- గోవాలో తమ్ము విమానయానానికై క్రొత్తగా ఏర్పాటు చేయబడిన హెరాల్డ్ విమానం నిన్న ఇక్కడనుండి కరాచీకుగా గోవాకు వెళ్ళింది. ఇందులో పాకిస్థాన్ వరకు బాధితులకోసం 95 వేల నష్టాంకేతో మాత్రలు, పెద్ద కిలోగ్రాముల స్పైస్ ప్లాస్టిక్ పోర్చుగల్ బహుమానంగా కరాచీకి పంపబడ్డాయి.

విశేషణములన్నీ అయిపోయినవి

మరియు వాటిని వెతుకులో మా ఓటమిని ఒప్పుకొన వలసిందే. మొండుచేతనంటే, పట్టియొక్క ఉత్కృష్టతను వర్ణించే పదములన్నింటిని మొదటే ఉపయోగించేశాం, యిప్పుడు అధిక ప్రశంసకి యేమీ మిగులలేదు, కాని ఒకటే మాత్రం చెప్పవచ్చు. అదేమిటంటే హామామ్ స్నాన పట్టు ఉత్కృష్టమైన పనిని చేయును. అది మీ చర్మమును స్వచ్ఛముగా చేయును. అంగీకార స్నానానంతరము అత్యధిక ఉత్సాహమును గలుగజేయును. నువ్వెవరు వుండా? వుండండి, మరగ? లేకేమి, కావలసినంత వుంది. మరి ఖరీదు? ప్రతి మనిషికి అందుబాటులో వుండునటువంటిది.



అత్యధిక ఉత్సాహమును పొందండి

టాటా యొక్క

హామామ్

టాయిలెట్ సబ్బు

టాటా ఆయిల్ మిల్స్

భారతదేశములో, భారతీయ పెట్టుబడితో, భారతీయ నిర్వహణ క్రింద తయారైనది.

TATA'S TOM 3 Telugu

హైద్రాబాదు ప్రభుత్వం- వాణిజ్య పరిశ్రమల శాఖ

అఖిలభారత చేతివనుల సప్తాహమునకు

డాక్టరు బి. రామకృష్ణారావుగారు
చిరాగ్ అలీ గలీలోనున్న వాణిజ్యపరిశ్రమల శాఖ
డైరెక్టరు కార్యాలయంలో

శనివారం 1955 సెప్టెంబర్ 24తేదీ

సాయంకాలం 5 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు
'చేతివని వస్తువులున్న ఇల్లే మీనివాస గృహంకావాలి'
అన్ని సందర్భములలోను చేతివని వస్తువులనే వాడండి
"మీరు ఇచ్చే ప్రోత్సాహంపై రెండుకోట్ల మంది పనివారు ఆధారపడి ఉన్నారు."

వెండిబంగారు వ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్దారు రేట్లు)
హైదరాబాద్ 23-9-55
120 శేర్లు వల్లా ఒక్కంటికి

దొడ్డబియ్యం	37-8-0 41-0-0
సంబర్లు	40-0-0 42-8-0
సాంబర్లు	48-0-0 50-8-0
నూకలు	25-0-0 30-0-0
గొట్టెబియ్యం	33-8-0 35-0-0
కందులు పెద్దవి	34-0-0 37-0-0
మినుములు	32-8-0 33-0-0
లంకలు	27-8-0 28-8-0
సెనగలు	25-0-0 30-0-0
బెల్లం	23-0-0 33-0-0
తెల్లజొన్నలు	22-0-0 25-0-0
మిరపకాయలు	100-0-0 145-0-0
పసుపు	180-0-0 215-0-0
పెసుర్లు	23-8-0 25-0-0
ఉల్లిగడ్డ కొత్తది	10-0-0 16-0-0
ఉల్లిగడ్డ పాతది	24-0-0 26-0-0
చింతపండు	22-0-0 31-0-0
కుసుములు	26-0-0 27-8-0
తెల్లనువ్వులు	65-0-0 75-0-0
ఇలాతివలు జరిచిన్నది	(నం॥ 1 కి) 37-0-0
బోధన్ శక్కరి	(నం॥ 1 కి) 87-8-0
ఆముదాలు	31-0-0
పెద్దకందిపప్పు	43-0-0 44-0-0
చిన్న కందిపప్పు	46-0-0 47-0-0
శనగపప్పు	32-0-0 37-0-0
పెసరపప్పు	42-0-0 45-0-0
మినపప్పు	55-0-0
ఆంకపిండి	35-0-0

16 శేర్లు మణుము

ధనియాలు	10-0-0 11-8-0
జీలకర్ర	4-8-0 6-0-0

12 శేర్లు మణుము

అల్లం	2-0-0 3-0-0
యెల్లిగడ్డ	2-8-0 4-0-0
పసుర్కూనాని	10-2-0 10-4-0

40 శేర్లు మణుము

నెయ్యి	95-0-0 115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకలు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

త్వరలో కామిన్ ఫారం రద్దు?

లండన్, సెప్టెం 23

త్వరలో కామిన్‌ఫారం రద్దుకావచ్చు నని యుగోస్లావియా ప్రభుత్వానికి తెలిసిందని యుగోస్లావియా ప్రభుత్వం మంత్రి బ్రిటిష్ ప్రభుత్వానికి ఒక నోట్ అందించింది.

ఈ విషయాన్ని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలుపుతూ కామిన్‌ఫారం రద్దయినా అదొక ప్రజ్ఞాన్వితమైన విషయంగా బ్రిటిష్ ప్రభుత్వం భావించదని అభిప్రాయం వెల్లడించారు.

విదేశాంగశాఖలో ఉద్యోగుల మార్పులు

న్యూఢిల్లీ, సెప్టెం 23

విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రస్తుత కార్యదర్శి శ్రీ ఎస్. దత్ చైనాలోని భారత రాయబారిగా నియమింపబడిన శ్రీ ఆర్. కె. నెహ్రూ స్థానానికి విదేశాంగశాఖ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

ప్రస్తుతం పిట్నాంలోని అంతర్జాతీయ కమీషన్ అధ్యక్షుడు శ్రీ ఎం-జె దేశాయ్ శ్రీ దత్ పదవిని పొందుతారు. ఎం-జె దేశాయి ఇప్పటివరకే ఇండియాకు రాజాలరు కాబట్టి ప్రస్తుత విదేశవ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సి-ఎస్ ఝా ఆ స్థానంలోపని చేస్తారు.

అంతర్జాతీయ కోళ్ళపోషణ మహాసభ

న్యూఢిల్లీ, సెప్టెం 23

అంతర్జాతీయ కోళ్ళ ఉత్పత్తి మహాసభ అక్టోబరు 17 నుండి 27 వ తేదీ వరకు పూనాలో జరుగును.

ఈ సమావేశంలో కోళ్ళ పెంపకం వివిధ శీతోష్ణ స్థితులలో ఎట్లుజరగాలో ఉత్పత్తి పద్ధతుల్ని నూచిస్తుంది. ఇది కోళ్ళ పెంపకంలోని వివిధాంశాల పరిశోధనకు కూడ సమన్వయం కల్గిస్తుంది.

సౌరాష్ట్ర మాజీ సంస్థానాధిపతుల ఉదార విరాళాలు

రాజకోట, సెప్టెం 23

తమ ప్రివీపర్సుల్లో కొంత భాగాన్ని తమప్రాంతాల్లోని అభివృద్ధికార్యక్రమాలకు వినియోగించడానికి నలుగురు సౌరాష్ట్ర మాజీ సంస్థానాధిపతులు అంగీకరించినట్లు నిన్న రాష్ట్ర అసెంబ్లీలో సౌరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరసికలాల్ పరీఖ్ తెలిపారు.

రాజప్రముఖు నవానగర్ జాంసాహెబ్ లక్షరూపాయల ఖర్చుతో జాంనగర్‌లో 22 హరిజనకుటుంబాలకు గృహాలు నిర్మించడానికి నిశ్చయించారు. పోర్బందరు మహారాజా సాంఘికసేవా కార్యక్రమాలకై ఒకట్రస్టు నెర్పరచగాను తమ రు. 55500 కేటాయిస్తున్నానని తెలిపారు. ధారంగధర మహారాజా ధారంగధర సార్వజనిక నిధిని ఏర్పాటుచేసి దానికై రు. 55500 లు విలాళ మిచ్చారు. భావనగర్ యువరాజు కృష్ణకుమారసింహాజీ భావనగర్‌లో ఒకప్రసూతి శిశుసంక్షేమ కేంద్రనిర్మాణానికిగాను 4 లక్షల 30 వేలు విరాళ మిచ్చారు. (యు. పి. ఐ.)

హిమ్యూ, పైథన్ పరిశ్రమలు

అఖిల భారత చేతిపరిశ్రమల బోర్డు సభ్యురాలి ప్రశంస

ఔరంగాబాద్, సెప్టెం 22

న్యూఢిల్లీలో జరుపబడే భారతీయ పరిశ్రమల ప్రదర్శనంలో ప్రదర్శించే నిమిత్తం హిమ్యూ, పైథన్ చేతివనుల వస్తువుల నమూనాలను ఎంపిక చేసుకొనేందుకు అఖిలభారత చేతివనుల బోర్డు నమూనాల గౌరవ డైరెక్టరు, చేతివనులు, చేనేత బోర్డుల సభ్యురాలు నగు శ్రీమతి పూవల్ జయకర్ ఇక్కడికి వచ్చారు.

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమలశాఖ హిమ్యూ, పైథన్ పరిశ్రమల అభివృద్ధికై జరుపుతున్నకృషి నామె అభినందించారు. చేతిపరిశ్రమల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు తగు ధనం ఇవ్వడానికై అఖిలభారత చేతి పరిశ్రమల బోర్డు కేటాయిస్తున్నదని ఆమె చెప్పారు.

ఆమె ఔరంగాబాద్‌లో 19వతేదీన హిమ్యూ ఇండస్ట్రీకు 21 మందిసభ్యులతో ఏర్పాటు చేశారు. ద్వితీయ పారిశ్రామిక సహకారసంస్థ ఔరంగాబాదులో రాష్ట్రవాణిజ్యశాఖ ఏర్పాటు చేయవలసిందుకామె సంతోషాన్ని వెల్లడించారు. ఆమె పైథన్ కాగా బిపురా, ఔరంగాబాద్‌లోని కుటీర పరిశ్రమల సేల్స్‌డిపోలను సందర్శించారు. (ఎ-ఎన్-ఎస్)

వ్యవసాయమార్కెట్ల సవరణ చట్టం

హైదరాబాద్, సెప్టెంబరు 23

వ్యవసాయమార్కెట్ కమిటీవారు జారీచేసిన ఒక పత్రికాప్రకటన ఇట్లు తెలుపుతున్నది.

1950 సంవత్సరపు వ్యవసాయ మార్కెట్ల సవరణచట్టం హైద్రాబాదు నగరంలో అమలులోకి తేబడింది. వ్యవసాయోత్పత్తుల వ్యాపారం చేసే వారికందరికీ ఇందు మూలంగా తెలియపరచడమేమనగా వారు పై చట్టము యొక్క 7వ నియమము నకు లోబడి మస్సాగంజిలోని మార్కెట్ కమిటీ కార్యాలయం నుంచి లైసెన్సులు తీసుకోవలెను. లైసెన్సులు తీసుకొనుటకు ఆఖరుతేదీ 1950 అక్టోబరు 2.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

ఆదివారం, సెప్టెంబర్ 25

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె. వా, 7-15 సంగీతపాఠము 7-30 గీతావళి: శ్రీ. సుశీల 7-45 సరళ సంగీత్ (ఎ.భ). 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 ఎస్.టి. దేశ్‌పాండే: ఖయాల్ అసావేరి 8-45 ఉస్మాన్ వజీర్: ఘజల్ 8-55 ప్రగతినివేదిక (హిందీ, ఉర్దూ) 9-00 ఆవోబచ్చో-పిల్లల కార్యక్రమం 9-45 బాలవినోదం దీని- ఇ- ఇల హీనాటిక ప్రశ్నావళి మానవశరీర నిర్మాణము: ఇతర అవయవములు ప్రసంగము ఉత్తరాలపెట్టె బాలలగోష్ఠి, 10-30 *ప్రసారసమాప్తి.

మ॥ 12-30 *ఆకాశవాణి (ఎ. భ), 12-50 మ. వా, 1-00 ఎస్. బి. దేశ్‌పాండే: ఖయాల్, దృత్ 1-30 ఆర్ బాలసర్వతి (భ), 1-50 తె.వా, 2-00 *ప్రసారసమాప్తి.

సా॥ 5-30 *ఎస్.బి. దేశ్‌పాండే: ఖయాల్ భీమ్‌ప్లాస్ 5-45 ఉస్మాన్ వజీర్: ఘజల్ 6-00 మరాటీ కార్యక్రమం 6-30 గోద్‌గాని (భ); 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతావళి: డి. సుశీల 7-00 తె. వా, 7-15 గ్రామసీమ హైద్రాబాదులో పంట పోటీ ప్రజాళిక ప్రసంగము తివణివీధి వార్తలు, అభిప్రాయాలు బజారుధరలు, వాతావరణము 7-45 క. వా, 8-00 వీడియోలు ప్రసంగాలు హాస్య ప్రసంగము 8-15 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు 8-30 ఆంగ్లం ప్రసంగం (ఢిల్లీనుండి రిలే) 8-45 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు 9-00 ఆం. వా, 9-15 ఉ. వా, 9-30 రసమయి: ముద్రారాక్షసములో ఇతర పక్షముల జాబులు: ప్రసంగం: వోడ వరపులానికి రాయయ్య (విజయవాడ నుండి రిలే) 9-45 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు 10-30 *ప్రసారసమాప్తి.

నేటిరాత్రి నేటిరాత్రి

యన్. సి. ఫిలిమ్స్ వారి

ఎన్నడూ చూడని ఉద్రేకములు కలిగించు

'మస్తకలందర్'

తా॥ షకీల్, మహిపాల్, రమేష్‌ఠాకూర్, నూర్, హెలెన్; నాజ్, తివారి, జానీవాల్కర్.

దర్శకత్వం: కిద్దార్ కపూర్, సంగీతము: హన్సరాజ్ భేల్.

ఒకే పర్యాయము:-

రాయల్ మినర్వా క్రిష్ణ

హైద్రాబాద్. సికింద్రాబాద్. హైద్రాబాద్

ఆటలు, సమయములు:- 3-0, 6-15, 9-30 Kcll

మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

Screen.

4 వ సంయుక్తవారము

బాంబె ఫిలిమ్ ప్రొడక్షన్స్ వారి

'వామనావతార్'

(బలిచక్రవర్తి కథ)

తా॥ నిరువరాయ్, త్రిలోకకపూర్, ప్రవీణకుమార్, సప్రూ

ప్రభాత్ హయిద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

[Trupix.] జగత్ పిక్చర్స్ విడుదల.

9 వ మహత్తర వారము

దేవ్ ఆనంద్ చాల భయంకరముగా నటించినాడు.

ఫిలిమ్‌స్థాన్ వారి

"మునీంజీ"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరువరాయ్, ప్రాణ్.

అశోక్ పుట్లీబావులి, హైద్రాబాద్.

(Trupix) నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Kcll



3 వ మహత్తర వారం

సాధనా వారి

'సంతానం' (తెలుగు)

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యస్.వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, చలం, అమర్‌నాథ్.

సాగర్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 3-0, 6-0, 9-30 Kcll

(Cima.) ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్:

నేపాల్ రాజు మహేంద్ర

ఎలిజబెత్ రాణిచే జనరల్ గా నియామకం

లండన్, సెప్టెం 23

నేపాల్ మహారాజాధిరాజ మహేంద్రవీర విక్రమషాను గౌరవ జనరల్‌గా ఎలిజబెత్ రాణి నియమించినట్లు యుద్ధ కార్యాలయం నేడు ప్రకటించినది.

మహేంద్రరాజు 1921లో జన్మించాడు. మార్చి 13న రాజు త్రిభువన్ మరణించగా ఆయన స్థానాన్ని ఈనంవత్సరం ఆక్రమించారు.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి సంప్రదాయ దుకాణం
సిద్దంబర్ బజారు- హైద, టెలిఫోన్ నెం. 4890

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

బంగారము- (మూన) 1తు॥	94- 4-0
అరోక చీప్	94-12-0
నవరము-	61-12-0
వెండి- 100 తు॥కు	164-0-0
చిల్లర 1 తు॥	1-10-6

సెంట్రల్ రైల్వే

హైద్రాబాదు, & మద్రాసులమధ్య 3-వ తరగతి బోగీ నడుపబడుచున్నది.

మద్రాసు,హుయిద్రాబాదులమధ్య ప్రస్తుతము నెం॥ 17.జనతా ఎక్స్‌ప్రెస్ మద్రాసునుండి కాజీపేట మరియు అపైన- నెం॥ 320. కాజీపేట హుయిద్రాబాదు ఎక్స్‌ప్రెస్ బండ్లద్వారా నడుపబడుచున్న 3- వ తరగతి బోగీలు 1955 అక్టోబర్ 1 వ తేదీనుండి కాజీపేటనుండి నెం॥330-బెజవాడ-పూనా పాస్టు పాసింజర్ నికింద్రాబాదుకు ఉ॥ 8-45 చేరును-దానిని సికింద్రాబాదు వద్ద తీసివేయబడుటకు అమలులోనికి తేబడెను-

హుయిద్రాబాదు, మద్రాసుల 3 వ తరగతి బోగీని హుయిద్రాబాదునుండి నెం॥ 319. ఎక్స్‌ప్రెస్‌బండి కాజీపేట తరగతు- అనుపైన నెం॥ 18- జనతా ఎక్స్‌ప్రెస్ కాజీపేటనుండి మద్రాసుకు నడుపబడును-

ఈ మూడవ తరగతి బోగీలు శనివారము, సోమవారము మరియు బుధవారము, హుయిద్రాబాదునుండి మద్రాసుకు- మరియు మద్రాసునుండి, సికింద్రాబాదుకు- శనివారము, సోమవారము మరియు గురువారములయందు నడుపబడును.

భారత ప్రభుత్వ ఆహార మరియు వ్యవసాయ శాఖల మంత్రాంగపు

టెండర్ నోటీసు

నెం. DISP/GEN/13/55.

హైద్రాబాదుమధ్యప్రదేశ్ మరియు ఆంధ్రరాష్ట్రముల లోని సెంట్రల్ రిజర్వ్ డిపోలనుండి ధాన్యము కొనుటకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. మరియు నియమింపబడిన దరఖాస్తు ఫారములపై పూర్తిచేసి హైద్రాబాదు నందు సైఫాబాదులోని రీజనల్ డైరెక్టర్ (ఆహార) సెంట్రల్ రీజనుకు సెప్టెంబర్ 29 వ తేదీ లోపు అందజేయవలెను- టెండరు ఫారములపై "ఆఫీసునుండి మరియు డిప్యూటీ డైరెక్టర్లు సెంట్రల్ స్టోరేజిపోలు, నాగపూర్, మరియు విజయవాడలనుండి రు- 2/- (వాపసుఇవ్వబడదు) ఇచ్చిన పొందవచ్చును- వివిధ భాగముల స్టాకుకు వంపుటెండర్లు విచారింపబడవు- స్టాకుల వివరములు ఈ క్రింద చూపబడినవి- అన్ని నెంబర్లు మణులలో యున్నవి-

హైద్రాబాదు రాష్ట్రము:

హైద్రాబాదు 117105; రాయచూర్, 14310; వరంగల్, 4340; యాద్గిర్, 9291. ముఖ్యప్రదేశ్:- అర్జున్‌పూర్, 1036; భికోత్, 10; ఖండవ 83304; జైరాంనగర్, 5552; ఖర్గియా 197; మహానదుండ్, 42352; మల్కాపూర్, 385; రాయ్‌గర్, 43571; రాజిమ్ 7049; సాగర్, 4897, ఆంధ్రరాష్ట్రము:- అనకాపల్లి, 8472, బొబ్బిలి, 4205; చిత్రమపల్లి, 4991; గుంటూరు, 2731; గుంటూర్, 7030; ఇచ్ఛాపురం, 1234; కాకినాడ2725; మచిలీపట్నం 41653; రాజమండ్రి, 41013; తేలప్రోలు: 22479; విజయవాడ 22308 మణులుండిని, 2306.

Ao-504(11)

త్వరలో కొలంబో రాజ్యాల సమావేశం

సిలోన్ ప్రధాని సూచన

కొలంబో, సెప్టెంబర్ 23

సిలోన్ ప్రధాని సర్ జాన్‌కోటేలావాలా త్వరలో కొలంబో రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతో ఆ రాజ్యాలు ఇండియా, పాకిస్థాన్, బర్మా, ఇండోనీషియాలప్రధానులకు లేఖలు వ్రాయనట్లుతెలుస్తున్నది.

బాండుంగ్‌లో జరిగిన ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమావేశం తర్వాత కట్టితమైన చర్యలు వివేకవంతమైనందువలన కొలంబో రాజ్యాల సమావేశం జరపడం అవసరమని కోటేలావాలా అభిప్రాయం వెల్లడించారు.

సైకిల్‌పై ప్రపంచ పర్యటన

కోపెన్ హేగన్, సెప్టెం 23

ఇప్పటికి 33125 మైళ్ళు సైకిల్ మీద ప్రపంచ శాంతి యాత్రచేసిన శ్రీ మిశ్రీలాల్ జైస్వాల్ అను ఒక భారతీయ ఉపాధ్యాయుడు ఇక్కడకు చేరాడు.

కొన్నేళ్ళ క్రితమే ఆయన ఇండియా నుండి బయలుదేరి ఈజిప్టు, సిరియా, టర్కీ, గ్రీస్, యుగోస్లావియా, హంగరీ, చెకోస్లావేకియా, పోలండ్, రష్యా, ఫిన్లండ్, స్వీడన్ దేశాలన్నీ పర్యటించాడు. ఆ తరువాత ఇక్కడనుండి జర్మనీ, స్విట్జర్‌లండ్, ఫ్రాన్స్, బ్రిటన్, దక్షిణ అమెరికా, అమెరికా న్యూజీలాండ్, ఆస్ట్రేలియా, జపాన్, చైనాలనుకూడా దర్శించి 1957లో భారతదేశం చేరతాడు.

హరిజన దినోత్సవం

గాంధీ జయంతి రోజున బొంబాయి రాష్ట్రమంతటా జరుప నిశ్చయం

పూనా, సెప్టెం 23

గాంధీజీ జయంతి అయిన అక్టోబరు 2 వ తేదీన బొంబాయి రాష్ట్రమంతటా "హరిజన దినోత్సవం" జరుపబడును.

హరిజన దినోత్సవాన్ని జరిపే అవకాశం రాష్ట్రంలో అంటరానితనాన్ని నిర్మూలించే ఉద్యమానికి ప్రోత్సాహం యివ్వడం.

ఈ దినోత్సవ కార్యక్రమములో పబ్లిక్ బావులు, చెరువుల దగ్గరలోయిల నుండి హరిజనులు కూడ నీరుతేవడం మున్నగునవి వుంటాయి.

సేలంలో బాక్సైట్ గనులు త్రవ్వకం

మద్రాస్, సెప్టెం 23

సేలంజిల్లాలోగల బాక్సైట్ ఖనిజపు త్రవ్వకానికి ప్రభుత్వం మరియు వైజీటురంగాల ప్రతినిధులతో కూడిన ఒక కార్పొరేషన్ పూనుకొనవచ్చునని పరిశ్రమలశాఖామంత్రి నిన్న రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో దీనిపై ఒక క్రమాభివృద్ధిని చేర్చి ఈ ఖనిజాన్ని తీసి వినియోగించవలసిన ఏర్పాటు చేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వం ప్లానింగ్ కమీషనుకు కోరినట్లు మంత్రి తెలిపారు.

వ. బెంగాల్‌లో ఉద్యోగావకాశాలు

ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ వివరణ

కలకత్తా, సెప్టెం 23

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా వ్యవధిలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వము కలపెట్టిన స్కీములద్వారా 4 లక్షల 50 వేల మందికి జీవనోపాధి లభించగలదని వ. బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి.సి. రాయ్ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

దుర్గాపూర్‌లో బ్రిటిష్ నిపుణులు ఏర్పాటుచేసే ఉక్కు కర్మాగారము, త్రయివేణి పెట్టుబడిదారులు స్థాపించే ఇతర పరిశ్రమల్లో లభించే ఉద్యోగావకాశాలు కాక కేవలం ప్రభుత్వస్కీములవల్లనే యీ జీవనోపాధులు లభించగలవన్నారు. దీనిమూలకంగా రాష్ట్రంలో నిరుద్యోగ తీవ్రత తగ్గగలదని డా॥ బి. సి. రాయ్ అన్నారు.

పాతుల జంట:- పబ్లిక్ గార్డెన్స్‌లోని అజంతా పావలియన్‌లో ప్రస్తుతం ప్రదర్శింపబడుతున్న శ్రీ కొండవల్లి శేషగిరిరావుగారి చిత్రాలలో ఇదిఒకటి.

గ్రామ వార్తలు

డి.సి.సి. నిర్ణయాలు

నిజామాబాద్, సెప్టెంబర్ 23

నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ కమిటీ డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఎన్. రుక్మారెడ్డి అధ్యక్షతన సమావేశమై అనేకమంది, లండగొంతిరకాలనిర్మూలనానికి పోరాటం సాగించాలని నిశ్చయించింది.

సాధ్యమైనంత త్వరలో జిల్లాకాంగ్రెస్ భాగాన్ని ఏర్పాటుచేయాలని సభ్యత్వం అధికంచేయడానికి ఉద్యమం ప్రారంభించాలని కూడా నిశ్చయించబడింది. ప్రతి తాలూకా కాంగ్రెస్ కమిటీకూడా నిధి సేకరణకు రసీదు పుస్తకాలను పి. సి. సి. నుండి పుచ్చుకొని పొందాలి.నిధి సేకరణకు 4నుండి 10 మంది కమిటీ ఏర్పాటైంది. పి.సి.సి. వాలంటీర్ల శిక్షణ శిబిరంలో శిక్షణనై ప్రతి తాలూకా నుండి ఒకవలంటీర్‌ను పంపేందుకు నిజామాబాదు డి.సి.సి. నిశ్చయించింది.

ప్రజల కష్టనష్టాలను అధికారులకు తెలిపే నిమిత్తం శ్రీయుతులు రుక్మారెడ్డి, హనుమంతరెడ్డి, (చౌటుపల్లి), కె.వి. గంగాధర్‌లతో కూడిన కమిటీ ఏర్పాటుచేయబడింది.

(ఎ-ఎస్-ఎస్-)

చప్రాసీల సమావేశం

కరీంనగర్, సెప్టెం 23

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న చప్రాసీలంతా 17వ తేదీన ఇక్కడ సమావేశమై యూనియన్ ఏర్పాటుచేసుకున్నారు. శ్రీ కె-విసరసింగరావు (సి-ఎస్-పి), సి-హెచ్ రాజేశ్వరరావు (కమ్యూ) గార్లు ప్రసంగించారు.

కోర్టుల్లో కాల్చినా జవాన్లుగా ఉన్నవారికి చప్రాసీల స్థాయిలోనే జీతభత్యాలు ఇవ్వాలని, అధికారులు ప్రయివేటు పనికి చప్రాసీలను వినియోగపరచుకోడాన్నైనా అలవరంచేయరాదని, చప్రాసీల పిల్లలకుచదువు విద్యా సౌకర్యాలుకల్పించాలనీ యీ సమావేశంలో కోరబడింది.

[ఎ-ఎస్-ఎస్]

వినోబాభావే జన్మదినోత్సవం

కరీంనగర్, సెప్టెం 23

ఆచార్య వినోబాభావే జన్మదినోత్సవ సందర్భంలో కరీంనగరం జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వి. వెంకటరామారావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సి. హనుమంతరావు, కరీంనగరం తాలూకా పి.ఎస్.సి. కార్యదర్శి శ్రీ కె. వి. లక్ష్మారెడ్డి, శ్రీ సి. ప్రతాపరెడ్డిగారలు సెప్టెంబరు 15వతేదీనుండి 11 వ తేదీ వరకు నిరిల్లకాలూకాలో పర్యటించారు. వారు వివిధ గ్రామాలలో కాలినడక పర్యటించి భూదాన,గ్రామదాన ఆశయాలను ప్రచారంగనభలలో ప్రబోధించారు. వారు 132 ఎకరాల 7గుంటలభూమిని, రు. 20 మొత్తాన్ని విరాళంగా సేకరించారు. (ఎ- ఎస్- ఎస్)

ఆర్యవైశ్య సమ్మేళనము

చెలపర్తి, సెప్టెం 23

నల్లగొండజిల్లాలోని మిర్యాలగూడెం తా॥ చెలపర్తిపట్టి ఆర్యవైశ్య సమ్మేళనం చెలపర్తి గ్రామములో 27వ తేదీ సెప్టెంబర్ మంగళవారం సా॥ హైద్రాబాదు కాంగ్రెస్ ప్రముఖులు శ్రీ కొత్తూరి సీతారామయ్యగారి అధ్యక్షతన జరుగుతుంది. హుయిద్రాబాద్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ జాలూరి పి రేకేశ్వరంగుప్తగారు ప్రారంభోపన్యాసమొనర్చుదురు.

ఆజంజాహిమిల్లు గుమాస్తాల యూనియన్ ఎన్నికలు

వరంగల్, సెప్టెం 23

ఆజంజాహిమిల్లు క్లర్కుల (గుమాస్తాలు) యూనియన్ (రిజిస్టర్డు) సమావేశం 20వ తేదీన జరిగి బుచ్చిలింగం అధ్యక్షుడు, ఎం-ఎల్ కాంతారావు ఉపాధ్యక్షుడు, జె. రాజరత్నం ప్రధాన కార్యదర్శి, వి. పద్మనాభం సంయుక్త కార్యదర్శి, ఆర్. గోవర్ధనరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి, డి. వాట్సన్ కోశాధికారిగా ఎన్నికయ్యారు.

ఈ ఎన్నికలు ఆజంజాహిమిల్లు వర్కర్ల యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. సుదర్శన్ సమక్షంలో జరిగాయి.

సర్వసభ్య సమావేశంలో యూనియన్ రాష్ట్రతుజ్జార్ సంఘంనుండి వైదొలగి భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌తో కలువవలసిందిగా కోరతూ తీర్మానించబడింది.

ఎన్నికైన ఇతర కార్యవర్గ సభ్యులు వీరు: కె-ఎల్-ఎన్ శాస్త్రి, ఎ. సూర్యనారాయణ, వి. కోటీశ్వరరావు, ఆర్. రామచంద్రరావు, సి-హెచ్ శ్రీరాములూ, ఎం. రాజేశ్వరశర్మ.

మహబూబ్‌నగరము జిల్లాలో భూదాన యాత్రలు

మహబూబ్‌నగరము, సెప్టెంబరు 22

ఈ జిల్లాలో వినోబా జయంతి మొదలు గాంధీజయంతివరకు తాలూకాలలో భూసేకరణకు యాత్రలు సాగుచున్నవి. వినోబా జయంతి సందర్భముగా కల్వకుర్తి, తాలూకా రఘుపతిపేటలో సమావేశము ఏర్పాటు చేయబడినది. జిల్లాలోని కార్యక్రమములకు శ్రీ సురభిశేషగిరిరావుగారు సమీక్షచేశారు. శ్రీ పి. హన్మంతరావుగారు ఉపమంత్రి జిల్లా కాంగ్రెసు కార్యదర్శులు ఈ సమావేశమున పాల్గొన్నారు.

17 వ తేది నుండి మూడు రోజులు అచ్చంపేట తాలూకాలో శ్రీ పి. హన్మంతరావు గారు సురభి శేషగారు శ్రీనివాసరావుగారు పర్యటన గావించి 200 యకరములు సేకరించినారు. 28 తేది నుండి కూడా వీరు మూడు రోజులు ఇదే తాలూకాలో పర్యటన జరుపుదురు. తాలూకా కాంగ్రెసు ప్రముఖులు ఈ యజ్ఞమున పాల్గొని కృషిచేయుచున్నారు.

వ్యభిచార నేరానికి శిక్ష

మహబూబాబాద్, సెప్టెం 22

స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ శేషారెడ్డి శ్రీమతి లక్ష్మి అను నామె పీనల్ కోడ్ 293 సెక్షన్ ప్రకారం నేరం చేసినట్లు ఋజువైనందున రు. 50 జరిమానా విధించారు. ఆమె ఒక వ్యభిచార గృహాన్ని నడుపుతున్నట్లు ఆరోపించబడుతున్నది. [ఎ. ఎస్. ఎస్]

స్పెషల్ తాసిల్దార్ కార్యాలయం మార్పు

ఖమ్మం, సెప్టెం 23

ఖమ్మం రెవిన్యూ లక్ష సంబంధించిన స్పెషల్ తాసిల్దార్ కార్యాలయం (ఖమ్మం జిల్లా) కొత్తగూడెం నుండి ఖమ్మంకు మార్చబడింది.

కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు

పూణా, సెప్టెం 23

బీహార్ రాష్ట్రంలో పశు జాతిని పెంపొందించే నిమిత్తం అనేక కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలను తెరవే ప్రశ్నను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని సహకారశాఖామంత్రి శ్రీ దేవ్‌నారాయణ సిన్హా నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

ఫ్యాక్టరీ లైసెన్సులు

హుయిద్రాబాద్, సెప్టెంబర్ 23

1952 నం. హుయిద్రాబాదుఫ్యాక్టరీ నియమావళి ప్రకారం, 1956 సంవత్సరానికి ఫ్యాక్టరీ లైసెన్సులను పునఃచెలామణీ చేయించుటకు దరఖాస్తులను 1955 అక్టోబరు 31 వ తేదీలోగా పంపవలెను.కనుక 1955సం.లో లైసెన్సులు పొందిన ఫ్యాక్టరీ యజమానులు పైనిర్ణీత తేదీలోపల తమ లైసెన్సులను పునఃచెలామణీ చేయించుకోవలెను. లేనట్లయితే నిర్ణీత తేదీ దాటినతరువాత అనుమతి చెల్లించవలసిన ఫీజుకన్నా నూటికి 25 వంతులు ఎక్కువగా వసూలు చేయబడుతుంది.

లైసెన్సుల పునః చెలామణీగారకు 2, 3 నెంబర్లు గల నిర్ణీతఫారములలో దరఖాస్తులను ప్రాంతీయ హుయిద్రాబాదు కింగ్‌కోఠీలోని ఫ్యాక్టరీలు, బాయిలర్ల చీఫ్ ఇనస్పెక్టరుకు పంపవలెను. హుయిద్రాబాద్ ప్రభుత్వ ఖజానాలో గానీ లేక హైద్రాబాదు స్టేటుబ్యాంకు శాఖలో దేనిలోఅయినాగాని నిర్ణీత ఫీజు, దాఖలుచేసి,చాలానను తీసుకొని దానిని దరఖాస్తుతో జతపరచి పంపవలెను. డబ్బు నగ్గు తక్కించి పద్దు క్రింద జమచేయించవలెను.

పెద్దపద్దు 31 మినలేనియస్ శాఖలు. చిన్నపద్దు 1948 నం॥ ఫ్యాక్టరీల చట్టంక్రింద వసూలయిన ఫీజు.

వివరములు 1956 సంవత్సరానికి ఫ్యాక్టరీ లైసెన్సు పునః చెలామణి.

పూరిండ్ల నివాసుల పరిస్థితులు

హుయిద్రాబాద్, సెప్టెం 23

కార్మిక శాఖామంత్రి, జాతీయ పూరిండ్లసంఘ అధ్యక్షులు అయిన డా॥ జి-ఎస్ మేల్కోటే,పేదరాజ్ యాదవ్, జి. వెంకటస్వామి, ఉమ్మెత్తల కేశవరావుగారలతోకలిసి నేటి ఉదయం కాచిగూడ, అంబర్‌పేట ప్రాంతాలనుచుట్టి అక్కడి నివాసుల పరిస్థితుల్ని గమనించారు. వీరి కళాయిలు, డ్రైయినేజి, రాత్రిపాఠశాలలు, వీధుల పారిశుద్ధ్యం మున్నగు అంశాలపై ప్రజల అభిప్రాయాలను వీరు పరిశీలించారు.

ఉత్తమ గృహాలు కావాలనే తమ అభ్యర్థనలు శాంతియుతంగా పరిష్కారం కావాలని డా॥ మేల్కోటే గుడిసెలలో నివసించే వారికి చెప్పినట్లు తెలుస్తున్నది. భూదాన ఉద్యమం ద్వారా వారికి భూములు సాధించబడాలని ఆశపడ్డారు.

ఈ ప్రదేశాలలో నాయకులు ఆచార్య వినోబాభావే సందేశాన్నిచదివించారు.

బీదరుజిల్లా అధికవర్షాల బాధితులు

హుయిద్రాబాద్, సెప్టెం 23

బీదర్ జిల్లాలో ఇటీవలవచ్చిన అధిక వర్షాలకు నష్టపడినవారి సహాయార్థం ముఖ్యమంత్రి జాతీయ సహాయనిధి నుండి రు. 5,000 మంజూరు చేయబడింది.

సికింద్రాబాద్ క్లాత్ వ్యాపారి శ్రీ వెంకటేశ్వర్లు రు. 500 లను ఈ నిధికి విరాళమిచ్చారు.

న్యూయార్కు ప్ర

న్యూయార్కు, సెప్టెం 22	
ప్రారంభం	32 64
ముగింపు	32,58

స్థానికవార్తలు

డొమినియన్ కోఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల యూనియన్‌వారు గోవాదిమోచనదినమైన అక్టోబరు 1 వ తేదీ ఉదయం 9 గంటలకు ఒపీస్ బాగ్ భవనంలో జరుగును.

ఆర్య సమాజము (గోపాలమహల్) వారిచే ది. 25 వ తేదీ ఆదివారంపుణ్యం Koll 7-30 యమి జజార్ అంజనేయదేవాలయములో యజ్ఞము ఈశ్వరప్రార్థన శ్రీ బాల్ కృష్ణయ్యగారిచే భజనలు శ్రీ కె. శంకరయ్య ఆర్యగారిచే దయానందసరస్వతి జీవితముపై ఉపన్యాసము జరుగును.

సా॥ 6-30 చాదర్‌ఘాట్ ఆర్య సమాజములో యజ్ఞము ప్రార్థన శ్రీ మహేందర్ శాస్త్రి,శ్రీరత్నా రాయణ శాస్త్రిగార్లచే వైదికధర్మము, క్రైస్తవ మతముపై ఉపన్యాసములు శ్రీరమేశ్ చంద్రగారిచే రాష్ట్రీయభజన జరుగును.

ప్రాంతీయ భాషల్లో ఉపాధ్యాయులు నియమించబడానికి వీలుగాసహరాష్ట్ర భాషాసభ (పూనా) వారి ప్రవీణ, పండిత పరీక్షలను, మైసూరు హిందీ సాహిత్య బ్రచారసంఘం వారి ప్రవీణపరీక్షను మెట్రిక్యులేషన్‌కు సమానంగా రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

గుడిసెలలో నివసించేవారికి ఆక్రమణ హక్కులు

హైద్రాబాద్, సెప్టెం 23

మునిసిపల్ సరిహద్దులలో గుడిసెల నివాసులకు భూముల్ని ఆక్రమించుకొనేందుకు హక్కును కోరే తీర్మానాన్ని తాము కాంగ్రెసు శాసనసభా పార్టీ సమావేశంలో ప్రతిపాదిస్తామని శ్రీ అంబదాస్ రావు, లక్ష్మణకుమార్ గారలు పార్టీ నాయకులకి తెలియజేశారు

చర్ఖాజయంతి

హైద్రాబాద్, సెప్టెం 23

మహాత్మా గాంధీ జయంతి సందర్భముగా అక్టోబరు 2 న భూదాన ఖటిరంలో చర్ఖాజయంతి యీదినపకార్యక్రమం ప్రకారం జరుగుతుంది.

ఉదయం 5 గంటలకు ప్రార్థన, 5-30నుండి 6-30 వరకు ప్రభాతఫేరి, 7-30నుండి 10-30 భూదానసారస్వతం అభిషేకం, సాయంత్రం 3 నుండి 4-30 వరకు సూత్రయజ్ఞం, 4-30 నుండి 5-30 వరకు ప్రార్థన ప్రవచనం, శ్రీ భజాని ప్రసాద్ మిశ్రా కావ్యగానం ఉంటుంది. అఖండ చరాయజ్ఞం ఉదయం 5 నుండి సాయంత్రం 5 వరకు సాగుతుంది.

పట్టణాల మరుగుపారుదల నీటి సరఫరా పథకాలు

కర్నూలు, సెప్టెంబరు 23

మూడవతరగతికెదిగిన పురపాలక సంఘాల నీటిసరఫరా, మురుగుపారుదల పథకాలకు నాలుగు వరుసలపై ప్రభుత్వం ధననమోదంచేయ నిశ్చయించింది.తపథకాలపై సెంట్రేజి చార్జీగా పురపాలక సంఘాలు ఎంతమొత్తముకు గ్రాంటుగా యిస్తుంది.21ఏప్రిల్1955న కర్నూలులో జరిగిన పురపాలకసంఘాధ్యక్షుల మండలి కార్యవర్గతీర్మానాను సారం యీ విధంగా ధన సహాయంచేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఎండిపోయిన పశువులు

హైద్రాబాద్, సెప్టెం 23

ఎండిపోయిన పశువులను నరూర్ నగర్‌లోని పశువుల శాస్త్రీజి ఫారం కొరకు తెచ్చుకొని శాఖవారు యీనెల 25 నుండి తీసుకుంటారు. తీసుకొనుటకు ముందు పశువులను పశువైద్యశాఖ పరిశీలిస్తారు.

ప్రకటన

హుజూర్ అదాలత్ మున్సిఫ్ తా॥ సుధీర జిల్లా ఖమ్మం
శ్రీ వి. వేంకటేశ్వరరావు బి- ఎ- యల్- యల్-బి- మున్సిఫ్-
తా॥ సుధీరగారి ఇజ్లాస్‌లో.

ముకద్దమా నెం. 30/1/1955 తేది 15-9-55

దావా రూ- 472 నగదు.

ముద్దయి: పత్తిపాడు శేషమ్మ
బజారు-

ముద్దయిఅలా:- ఇందుకుల నాగయ్య

బజారు ఇందుకుల నాగయ్య వల్దు లక్ష్మయ్య అలము వల్ల వయస్సు 60 సం॥ వృత్తి వల్లవని నివాసము రావల్లి తా॥ సుధీర ఇందుకూలమున తెలియచేయునదేమనగా పైన పేర్కొనినవారు నీపై దావా వేసినారు. అదాలత్ నుండి నీ పేర నమన్ జారీఅయినది కాని నీవు ఇల్లు విడిచి జీవనోపాధికి ఎప్పటికో వెళ్ళిపోయినావు. కావున నీవు స్వంతము నిమిత్తం తామీలు చేయలేదు- కావున పరిశీకామూలమున ఆజ్ఞచేయబడునదేమనగా నీవు 1955 అక్టోబర్ 5 వ తేదీ ఉ॥ 10-30 గంటలకు స్వంతము లేక వకీలుద్వారా అదాలత్‌లో హాజరుఅయ్యి జవాబ్దుహీ, పైరవీచేయుటలవు లేనియెడల జాబితాపరిశీకారము కార్యనాయి చేయబడును తర్వాత ఏలాటి ఆక్షేపణ చెల్లనేరదు.

మొహమ్మద్ నఫర్దార్,
సిరిస్తెదార్ అదాలత్-

దిక్రిసెంట్ ఇన్స్యూరెన్స్ కం. లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: బాంబె.

మిస్టర్ శామ్యుల్ శాంసన్, తన కుమారుడైన యమ్. అరవిందకుమార్ ప్రయోజనము కొరకు చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అన్యుటి.స్కీమ్‌క్రింద తీసుకున్న నెం.17196రు గల పాలసీ పోయినదని తెలిపినారు. గనుక ఈ ప్రకటన వెలువడిన తేదీనుండి ఒక నెల రోజులలోపల ఎట్టి ఆక్షేపణలు మాకు తెలుపని యెడల భీమాచేసిన శామ్యుల్ శాంసన్‌పేర పై పాలసీకి నకలు యివ్వబడునని యిందుమూలముగా తెలుసుకునేది.

తేది 24-9-1955. హీరానంద్ గిరి
మేనేజింగ్ డైరెక్టరు.

సెప్టెంబర్ 30 వ తేది
బ్రహ్మాండమైన విడుదల.
జమ్‌ఖాన్ థియేటర్
హైద్రాబాద్.
కమల్ ప్లాజా
హుయిదరాబాద్.సికిందరాబాద్
ఇన్సానియత్
జెమినివారి
అపూర్వ చిత్రము

జమ్‌ఖాన్, పాతా వద్ద 26-9-55 నుండి బుకింగ్
ఏర్పాట్లు గలవు.

2 వ వారం.
మనోహర పిక్చర్స్ వారి
"మనోహర"
[తెలుగు]
శివాజీగణేశన్, సదాశివరావు,కన్నాంబ,టి.ఆర్.రాజకుమారి.
ప్యారమౌంట్ టాకీస్, సికింద్రాబాదు.
Cima.

నారాయన్ అండ్ కం. వారి
ఇప్పుడు వెండి తెరమీద తెలుగు చిత్రము ప్రేక్షకులను ఆనందపరచుచున్నది.
'కనవనేకన్ కండ దైవం'
'పతియే ప్రత్యక్ష దైవం'
తా॥ అంజలి- నాగయ్య- లలిత- గణేశన్- ముత్తులక్ష్మి, రామస్వామి.
చిత్రా టాకీస్ — సికింద్రాబాదు.
ఆటల సమయములు:- 2-30, 6-0, 9-30 గం॥
Famous రాజశ్రీ రిలీజ్.

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.